


నేటి దినపత్రిక

# సూర్య అన్నమయ్య

www.suryaa.com

శుక్రవారం | 21 నవంబర్ 2025

పేజీలు 8





## అన్నదాతల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

- మదనపల్లె శాసనసభ్యులు షాజహాన్ బాషా

- వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జంగాల శివరాం వెల్లడి

**నిమ్మనపల్లె, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని నిమ్మనపల్లె,తవళం మలుపు వద్ద వ్యవసాయ ఉత్పత్తిదారుల రైతు సేవా కేంద్రాన్ని గురువారం మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ బాషా మదనపల్లె వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జంగాల శివరాం మరియు టిడిపి నాయకులతో కలిసి ప్రారంభించారు.ఇందులో భాగంగా రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు.అనంతరం మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ బాషా,ఏఎంసి చైర్మన్ జంగాల శివరాం మాట్లాడుతూ రైతు సేవా కేంద్రం జిల్లాలోని అతి ప్రాముఖ్యత కలిగిందని నిమ్మనపల్లి మండలంలో ఇలాంటి కేంద్రం ప్రారంభించడం చాలా అభినందనయంగా ఉందన్నారు.రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఇలాంటి కేంద్రాలు మండలంలో నిర్మించుకోవడానికి మేం సంసిద్ధంగా ఉన్నామన్నారు.అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో రైతులకు భూ సమస్యలపై అధిక సంఖ్యలో ఫిర్యాదులు రావడంతో రైతులకున్న భూసమస్యలు,దారి సమస్యలపై తాసిల్దార్ తపస్విని అడిగి తెలుసుకున్నారు.కార్యాలయ సిబ్బంది సక్రమమైన రీతిలో హాజరుకాకుండా గ్రామాల్లో ప్రజలపట్ల నిర్లక్ష్య వైఖరిని వహిస్తున్నారన్నారు. రైతులకు అందుబాటులో ఉండి వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆదేశించారు.గ్రామాల్లో వీఆర్వోలు,పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది ప్రజలకు రైతులకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించాలని, గ్రామాల్లో అందుబాటులో లేని విఆర్ఓలపై చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ తపస్వినికి ఆదేశించడం మిగతా 2లో



## బాధితుల కష్టానికి కొండంత అండ సీఎంఆర్ఎఫ్

### ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన చమర్తి జగన్ మోహన్ రాజు

### 11,67,513 రూపాయల ల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ

రాజంపేట,మేజర్ న్యూస్బీబాధితులకు కొండంత అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి ఉపయోగపడుతుందని రాజంపేట టీడీపీ ఇంచార్జి చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు.గురువారం రాజంపేట టీడీపీ కార్యాలయంలో రాజంపేట నియోజకవర్గం వివిధ మండలాలకు సంబంధించి లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ వివిధ రకాల వ్యాధులకు చికిత్స చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి సీఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తుందని ఆయన తెలియజేశారు. రాష్ట్రంలో దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ముఖ్యమంత్రి సహాయనిది అందుతుందని, వైద్యం కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రతి ఒక్కరికి ఈ సహాయనిది ఎంతో ఊరటను ఇస్తుందని ఆయన తెలియజేశారు. అనంతరం మేడా అంకమ్మ 76,736, నర్సాపురం యానాదయ్య 56,441, ఆవుల లక్ష్మీదేవి 13,350, షేక్ పారిజాన్ 1,43,502, డేరంగుల లక్ష్మీదేవి 41,400, తప్పేన రామయ్య 11,000, షేక్ మస్తాన్ %ణమ్ఫ్ష్ట్ర% / షేక్ రహమత్ బి 29,162,%ణ%.రెహమాన్ ఇషాక్ 76,358, కందుకూరి శ్రీనివాసాచారి 27,219, చౌడమ్ మహేశ్వర్ 35,000, కాలూరి అమీర్ భాష 85,000, అక్క రాజు పార్థసారథి 18,000,వెలిగండ్ల నాగమణి 66,935, బండారు కృష్ణయ్య 80,000, మాస సావిత్రమ్మ 25,000, పెద్దినేని శ్రీరాములు 1,00,567, సోమర్ మల్లేషమ్మ 81,000, లక్ష్మాపురం నాగజ్యోతి 25,000, భీమిశెట్టి ఆదిలక్ష్మి 1,50,843, నాగలపాటి శంకరమ్మ 25,000 గార్లకు సంబంధించి ?11,67,513 ల చెక్కులను పంపిణీ చేశారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వంలో ఏ ఒక్కరు మిగతా 2లో

## ప్రజా సమస్యల పరిష్కారానికి రచ్చబండ

- ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి

**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై వైఎస్ఆర్సిపి శ్రీకారం ప్రజా సమస్యలపై శ్రీకారం చుట్టిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి పిలుపునిచ్చారు.గురువారం పెద్దతిప్పసముద్రం మండలం, కందుకూరులో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యేకి స్థానిక ప్రజలు వైకాపా నాయకులు,ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి మాట్లాడుతూ 2019 నుండి 2024 వరకు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా రజక పాలన మిగతా 2లో



## మిట్స్ విశ్వవిద్యాలయంలో విద్యాప్రమాణాలు అద్భుతం

- గ్రీన్ స్టేట్ విశ్వవిద్యాలయం ప్రతినిధుల బృందం ప్రశంసలు

- రెండు యూనివర్శిటీల మధ్య అవగాహన ఒప్పందం

- మిట్స్ చాన్సులర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి హర్షం




**కురబలకోట,మేజర్ న్యూస్ :** మదనపల్లె సమీపంలోని (మదన పల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీని గురువారం యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా (యుఎస్ఏ)లోని ఒహాయోలో గల బౌలింగ్ గ్రీన్ స్టేట్ విశ్వవిద్యాలయం ప్రెసిడెంట్ డాక్టర్ రోడ్నీ కె.రోజర్స్,అడ్వకేట్ డాక్టర్ సాంద్ర ఎర్ల్,ప్రోవోస్టు మిగతా 2లో

## చెత్త సేకరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి -ఎంపీడీవో జెట్టి సుజాత





**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నేడు ఒంటిమిట్టలో ర్యాలీ ఉంటుందని మండల స్థాయి అధికారులు ప్రజాప్రతినిధులు అనధికారులు పంచాయతీ కార్యదర్శులు గ్రీన్ అంబాసిడర్లు తప్పక హాజరై స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు ఒంటిమిట్ట గ్రామపంచాయతీలో సూచిక పట్టీ తయారు చేసామని ఇంటింటికి వెళ్లి తడి చెత్త పొడి చెత్త వేరు చేసే విధానం పై వారికి అవగాహన కల్పించాలని తెలిపారు తడి చెత్త పొడి చెత్త ఇచ్చి సరుకులు తీసుకోండి అని అన్నారు పంచాయతీ సెక్రటరీ సుధాకర్ మాట్లాడుతూ నూతన టెక్నాలజీలో టెక్నాలజీ ద్వారా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గౌరవ కమిషనర్ కృష్ణ తేజ క్వార్ కోడ్ తయారు చేశారని ఈ యాప్ ద్వారా గ్రామ ప్రజలు ఇంటి పన్ను నీటి పన్ను లైసెన్స్ పన్ను క్యూఆర్ కోడ్ ద్వారా పన్ను చెల్లించవచ్చని రేపు ఒంటిమిట్ట పురవీధుల్లో ఈ యాప్ ను డిస్ప్లే చేయబడుతుందని ఎంపీడీవో ద్వారా ఆవిష్కరిస్తారు.

## సిద్ధారెడ్డి తండ్రి నారాయణరెడ్డి దశదిన కార్యక్రమంలో మంత్రి



**సంబేపల్లి మేజర్ న్యూస్ :** టిడిపి నాయకులు యువ గళం కోఆర్డినేటర్ మండిపల్లి సిద్ధారెడ్డి తండ్రి మండిపల్లి నారాయణరెడ్డి దశదిన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి. మండలంలోని నాగిరెడ్డి గారి పల్లి గ్రామం బండకాడ పల్లెలో గురువారం జరిగిన నారాయణరెడ్డి దశదిన కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించిన మంత్రి. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నారాయణరెడ్డి ఆత్మకు శాంతి కలగాలని దేవుణ్ణి ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద దరఖాస్తు చేసుకోండి :-రాజంపేట ఎంపీడీవో వరప్రసాద్

**రాజంపేట, మేజర్ న్యూస్:**రాజంపేట మండలం రూరల్ హౌసింగ్ లబ్ధిదారులు ఇప్పుడు మన రాష్ట్ర ప్రభుత్వం వారు ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 పథకం క్రింద కొత్త ఇంటి నిర్మాణం కొరకు సొంత స్థలం ఉన్నవారికి కొత్త శాంక్షన్ ఇవ్వడం జరుగుతుందనీ మరియు స్థలం లేని వారికి కూడా ఒక ఆవాస్ ప్లస్ ఆవాస్ యోజన యాప్ నందు వారి యొక్క వివరములు సచివాలయంలో ఉన్న ఇంజనీరింగ్ అసిస్టెంట్ వద్ద ధరకాస్తు చేసుకోవచ్చు అని రాజంపేట ఎంపీడీవో వరప్రసాద్ తెలియజేశారు. ఇప్పుడు మన రాష్ట్ర ప్రభుత్వం వారు ఈ యొక్క దరఖాస్తు కొరకు నవంబర్ 30 వరకు మాత్రమే గడువు ఇచ్చి ఉన్నారనీ, కావున అర్హులు అయిన ఎవరనగా ఇంతకుముందు హౌసింగ్ నందు ఎటువంటి నిర్మాణ పనులు చేపట్టి లబ్ధి చేకూరి ఉండక పోతే దరఖాస్తు చేసుకోవచ్చని ఇందులకు కావాల్సిన ధ్రువపత్రాలు భార్య భర్తల ఆధార్ కార్డు, రేషన్ కార్డ్, బ్యాంకు పాస్ బుక్, నివేషణ స్థల ధ్రువీకరణ /అనుబంధ పత్రం (సొంత స్థలం లేని వారు స్థలం లేదు అని పొందుపరచవలని ఉంటుంది).,క్యాష్ సర్టిఫికేట్ మరియు ఇన్కమ్ సర్టిఫికెట్ లు తీసుకొని దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలియజేశారు.



## ప్రజా సమస్యల పరిష్కారానికి రచ్చబండ



**(మొదటి పేజీ తరువాయి)**అందిస్తే,ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని విమర్శించారు.ముఖ్యంగా పిపిపి విధానంతో పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేస్తోందని ఆరోపించారు.అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర పూర్తయిన నూతన పింఛన్లు మంజూరు చేయలేదన్నారు. వితంతువులు, ఒంటరి మహిళలు పెన్షను కోసం ఎదురుచూపులు చూస్తున్నారన్నారు.కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుందన్నారు.త్వరలోనే కూటమి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి మహమ్మద్, బూత్ కమిటీ అధ్యక్షుడు మంజునాథరెడ్డి వైఎస్సార్ సీపీ నాయకులు,కార్యకర్తలు,ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.




## మిట్స్ విశ్వవిద్యాలయంలో విద్యాప్రమాణాలు అద్భుతం

**(మొదటి పేజీ తరువాయి)**అండ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ రవి క్రోవి,వైస్ ప్రోవోస్టు ఫర్ అకడమిక్ అఫైర్స్ డాక్టర్ రామ్ వీరపనేని,డాక్టర్ వాయిల్ మోక్తర్,డీన్-ఆర్కిటెక్చర్ అండ్ అప్లైడ్ ఇంజనీరింగులు మిట్స్ యూనివర్సిటీని సందర్శించారు.ఈ సందర్భంగా బౌలింగ్ గ్రీన్ స్టేట్ విశ్వవిద్యాలయం ప్రెసిడెంట్ డాక్టర్ రోడ్నీ కె.రోజర్స్ మాట్లాడుతూ బౌలింగ్ గ్రీన్ విశ్వవిద్యాలయం 100 సంవత్సరాలకుపైగా చరిత్ర కలిగిందని,ఒకే కళాశాలతో ప్రారంభమైన ఈ విశ్వవిద్యాలయం,ప్రస్తుతం ఎనిమిది కళాశాలల ద్వారా 200 కంటే ఎక్కువ అండర్గ్రాడ్యుయేట్ కోర్సులను,మాస్టర్స్ నుండి పీహెచ్డీ వరకూ 75 గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్లను అందిస్తోందన్నారు. ప్రపంచవ్యాప్తంగా 2 లక్షలకుపైగా పూర్వ విద్యార్థులను,యునైటెడ్ స్టేట్స్లోని ఒహాయో రాష్ట్రంలో,గ్రేట్ లేక్స్ ప్రాంతంలో ఉన్న పబ్లిక్ యూనివర్శిటీగా,ప్రజా ప్రయోజనాల కోసం సేవ చేయడమే మా యూనివర్సిటీ ముఖ్య లక్ష్యమని ఆయన అన్నారు.మిట్స్ డీమ్డ్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీను సందర్శించడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఇక్కడి విద్యార్థులకు టెక్నాలజీ మరియు పరిశోధనలకు సంబంధించిన సహాయ,సహకారాలు బౌలింగ్ గ్రీన్ స్టేట్ విశ్వవిద్యాలయం తరపున ఎల్లప్పుడు ఉంటుందని ఆయన అన్నారు.అనంతరం మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ ఫౌండర్ అండ్ ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి మాట్లాతుడుతూ బౌలింగ్ గ్రీన్ స్టేట్ యూనివర్శిటీ నందు ఏరోస్పేస్ ఇంజినీరింగ్ మరియు ఫార్మాస్యూటికల్ రంగాలు అత్యుత్తమ ప్రతిభను కలిగి ఉన్నాయని,ఆసక్తి ఉన్న విద్యార్థులకు ఇది ఒక అపూర్వ అవకాశమన్నారు.ప్రస్తుతం భారతదేశం మరియు దక్షిణాసియా ప్రాంతాలు ఏరోస్పేస్ మరియు ఎయిర్క్రాఫ్ట్ ప్రయాణాల విస్తరణలో వేగంగా ముందుకు సాగుతున్నాయన్నారు. యునైటెడ్ స్టేట్స్ మరియు భారతదేశం రెండు దేశాలకు సేవ చేసే దిశగా తమ ప్రయాణం మరింత బలపడాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భన మిట్స్ యూనివర్సిటీ మరియు బౌలింగ్ గ్రీన్ స్టేట్ విశ్వవిద్యాలయం,రెండు సంస్థల మధ్య విద్యా సహకారాన్ని పెంపొందించడం,స్టూడెంట్ ఎక్సచేంజ్ మరియు ఎం.ఎస్ వంటి ఉన్నత విద్యా కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి పెట్టడం మరియు భవిష్యత్ విద్యా భాగస్వామ్యాలను బలోపేతం చేయుటకు అవగాహన ఒప్పందం (ఎంఓయు) చేసుకున్నట్లు ఆయన అన్నారు.ఈ అవగాహన ఒప్పందం (ఎంఓయు)పై రెండు యూనివర్సిటీ ప్రతినిధులు మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ ఫౌండర్ అండ్ ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి మరియు బౌలింగ్ గ్రీన్ స్టేట్ విశ్వవిద్యాలయం ప్రెసిడెంట్ డాక్టర్ రోడ్నీ కె.రోజర్స్ సంతకాలు చేశారు.ఉన్నత విద్యలో ఇంటర్న్షిప్,అంతర్జాతీయ పరిశోధన కార్యక్రమాలు మరియు గ్లోబల్ ఇమ్మర్షన్ కార్యక్రమాలను పెంపొందిచడం ఈ ఒప్పందం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని ఆయన అన్నారు.విద్యార్థులకు టెక్నాలజీ రంగంలో అంతర్జాతీయ స్థాయిలో ఉన్న సాంకేతిక పరిజ్ఞానంను పెంపొందిచేలా కృషిచేయడమే ముఖ్య లక్ష్యమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ సి.యువరాజ్,రిజిస్ట్రార్ డాక్టర్ డి.ప్రదీప్ కుమార్,ట్రైనింగ్ అండ్ ప్లేసెమెంట్ హెడ్ వేణు చౌదరి,డీన్ అడ్మినిస్ట్రేషన్,ఇంటర్నేషనల్ రిలేషన్స్ డాక్టర్ శ్రీమంత్ బసు మరియు సీనియర్ మేనేజర్ ఇంటర్నేషనల్ రిలేషన్స్ యు.విజయ లక్ష్మి,వివిధ విబాగాధిపతులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్నదాతల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**(మొదటి పేజీ తరువాయి)**జరిగింది.ఈ కార్యక్రమంలో నిమ్మనపల్లి మండల పార్టీ అధ్యక్షులు కోట రమణ,మాజీ ఎంపీపీలు చింతపర్తి రెడ్డెప్పరెడ్డి,పారిజాత మల్లికార్జున,రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జె వెంకటేష్,మాజీ కోఆప్షన్ సభ్యులు సుధాకర్ రావు,వడ్డెర సంఘం సభ్యులు సుధాకర్,మాజీ క్లస్టర్ ఇంచార్జ్ మునిరత్నం,బహుదా నీటి సంఘం అధ్యక్షులు కే.దేవేందర్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి సభ్యురాలు సుజాత,సర్పంచ్ భర్త మల్లప్ప,రైతుసేవా కేంద్ర అధ్యక్షుడు పి.శంకర్ రెడ్డి,డైరెక్టర్లు ఎం.వాసుదేవ రెడ్డి,ఆర్.ప్రభాకర్ రెడ్డి,ఆర్.భాస్కర్ రెడ్డి,కే.సునీతమ్మ,వై.లక్ష్మీదేవి,సిఈఓ వి.స్వరూప రాణి,ఇంచార్జ్ భారతి,సేల్స్ పర్సన్ పి.షాజియా ఖానం కార్యాలయ సిబ్బంది,టీడీపీ,జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితుల కష్టానికి కొండంత అండ సీఎంఆర్ఎఫ్

**(మొదటి పేజీ తరువాయి)**కూడా ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు మేడికొండు రవికుమార్ నాయుడు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్,యూనిట్ ఇంచార్జ్ తేజాల ఆనంద్,తెలుగు యువత రాష్ట్ర నాయకులు రాంనగర్ నరసింహ,పాండురాజు,సిద్ధవటం నాగ మునిరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ దగ్గుపాటి వెంకటేశ్వర్లు,దాసరి కళాధర్,ఎన్ సురేందర్ నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ మహమ్మద్ అలీ,తదితరులు పాల్గొన్నారు.

## రైతులు అన్నదాత సుఖీభవ, పీఎం కిషన్ సంబరాలు

**ములకలచెరువు, మేజర్ న్యూస్:**ములకలచెరువు మండలం, చౌడ సముద్రం గ్రామంలో టిడిపి నాయకుడు మాజీ ఎంపీటీసీ నోహిర చాంద్ బాషా ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు.కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ రెండవ విడుత నిధులను రైతుల ఖాతా లోకి బుధవారం ప్రభుత్వం విడుదల చేయడంతో డప్పులు వాయిద్యాల మధ్య బాణాసంచా పేల్చి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా తంబళ్లపల్లి నియోజకవర్గం రైతు విభాగం అధ్యక్షుడు గుత్తా సుధాకర్ నాయుడు, బుర్ర రమణాలు మాట్లాడుతూ ఎన్నికలలో కుటుంబ ప్రభుత్వం ఇచ్చిన హామీలల్లో భాగంగా ప్రభుత్వం రెండవ విడత అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ నిధులను రూ. 3,135 కోట్లు, 46,85,838 మంది రైతుల ఖాతాల్లోకి జమ చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

## హెల్మెట్ ధరించండి తమవిలువైన ప్రాణాలను కాపాడుకోండి

### యస్.ఐ ప్రణయ్ కుమార్ రెడ్డి



**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్:** ఒంటిమిట్ట ఎస్సై ప్రణయ్ కుమార్ రెడ్డి స్థానిక పోలీస్ స్టేషన్ దగ్గర వెహికల్ చెకింగ్ నిర్వహించారు. హెల్మెట్ డ్రైవింగ్ లైసెన్స్ ఆర్ సి లేని ద్విచక్ర వాహనాలను తనిఖీ చేసి జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎస్సై ప్రణయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. హెల్మెట్ లేకుండా ప్రయాణించడం ద్వారా వాహనదారులు మృత్యువాత పడుతున్నారన్నారు. హెల్మెట్ ధరించి తమ విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని హితవు పలికారు. హెల్మెట్, డ్రైవింగ్ లైసెన్స్, ఆర్ సి, తప్పనిసరిగా వాహనదారులు తమ వద్ద ఉంచుకోవాలన్నారు.

## ఒంటిమిట్ట సిఐను కలిసిన జడ్పీటీసీ



**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్:** ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహ రాజు ను మర్యాదపూర్వకంగా మండల జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సర్పంచ్ ప్రతినిధి బి వెంకటరమణ నాయుడు తెలుగుదేశం పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందించిన నాయకులు ఈ కార్యక్రమంలో శాలువా పుష్పగుచ్చము ఇచ్చి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు సా లాబాద్ బుజ్జి ఎంపీటీసీ భాష సా లాశివ శంకర్ దాదా మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహిమ భాష చంద్రశేఖర్ వినీసు రోశయ్య కామరాజు కలిసిన వారిలో ఉన్నారు.

## స్థలం విషయంలో తలెత్తిన ఘర్షణ - ఒకరి గాయాలు

**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** మండలంలోని బడికాయలపల్లి గ్రామంలో నివాసముండే గడ్డం మునిరెడ్డి కుమారుడు గడ్డం కృష్ణారెడ్డికి బి.కొత్తకోట నగర పంచాయతీ బీరంగి రోడ్డు,సర్వేనెంబర్. 325-1 నందు కొనుగోలు రీత్యా వారికి సంక్రమించి,పంచాయతీ పరిమిషన్ తీసుకుని,ఆ భూమిలో ఏర్పాటు చేసుకున్న షెడ్లకు మరమ్మత్తులు చేసుకొనుచుండగా బుధవారం సాయంత్రం తాకాటంవారిపల్లికి చెందిన దేరంగుల ఓబులేసు అతని అనుచరులు ఫిర్యాదుని వారి భూమిలోని పోనీయకుండా అడ్డగించి వారి భూమిలోకి అక్రమంగా ప్రవేశించారని,దేరంగుల ఓబులేసు అనే వ్యక్తి మరియు అతని అనుచరులు అతన్ని తరఫున ఎవరు కూడా సదరు భూమిలోనికి ప్రవేశించరాదని,కోర్టు వారు ఇంజక్షన్ ఆర్డర్ మంజూరు చేసి ఉన్నరాని,ఈ విషయంగా స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా బి.కొత్తకోట పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.ఇదిలా ఉండగా గురువారం దేరంగుల ఓబులేసు ఉదయం 8 గంటలకు పైస్థలం దగ్గరికి వచ్చి నువ్వు మాపైన కంప్లైంట్ ఇస్తావని దౌర్జన్యంగా ఓబులేష్ ఫిర్యాదుపైన దాడి చేసి అక్కడే ఉన్నరాయి తీసుకుని తలపైన కొట్టాడు.ఈ దాడిలో ఫిర్యాదుకి తలపైన తీవ్రగాయమైంది.ఈ విషయంపై బి.కొత్తకోట పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కార వేదికకు విశేష స్పందన

**ములకలచెరువు,మేజర్ న్యూస్:** ములకలచెరువు మండల కేంద్రంలోని పాత మదనపల్లె రోడ్డు సెక్షన్ ఆఫీస్ కాంపౌండ్ వద్ద గురువారం మదనపల్లె డివిజన్ వారి ఆధ్వర్యములో నిర్వహించిన ప్రత్యేక విద్యుత్ అదాలత్ కు విశేష స్పందన లభించింది. ఈ సదస్సుకు ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థకు చెందిన వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారానికి (సి.జి.ఆర్.ఎఫ్.) సంబందించిన అధికారులు విద్యుత్ సూపరిండెంట్ ఇంజనీర్ అన్నమయ్య జిల్లా అధికారి సోమశేఖర్, ప్రత్యేక విద్యుత్ అదాలత్ చైర్ పర్సన్ వి. శ్రీనివాస ఆంజనేయ మూర్తి, రిటైర్డ్ జడ్జి,ఆర్థిక సభ్యులు జి. మధుకుమార్ సాంకేతిక సభ్యులు ఎ. శ్రీనివాస బాబు,స్వతంత్ర సభ్యులు డబ్లు. విజయలక్ష్మి మరియు అధికారులచే మండలాలకు సంబంధించి పలు ఫిర్యాదులు అందాయి, వాటిలో కొన్ని సమస్యలు పరిష్కరించారు. ముఖ్యంగా పిటీఎం మండలంలో పలు గ్రామాలలో లో-వోల్టేజ్ సమస్యతో ఇబ్బంది పడుతున్నామని చెప్పడంతో ములకలచెరువు మండలంలోని నాయనచెరువుపల్లి గ్రామానికి ఇదివరకు రంగసముద్రం నుండి విద్యుత్ సరఫరా అయ్యేదని ఇకపై ములకలచెరువు మండలం నుండి విద్యుత్ సరఫరా చేస్తామని తెలిపారు. విద్యుత్ వినియోగదారుల యొక్క పరిష్కారము కాని దీర్ఘకాలిక సమస్యలు వ్రాత పూర్వక ఫిర్యాదు ద్వారా తీసుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామని ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆపరేషన్, మదనపల్లి డివిజన్,కార్యనిర్వాహక ఇంజనీరు యం.గంగాధరం తెలిపారు. ఈ సదస్సులో ఏడి లు గోవిందరెడ్డి,సురేంద్ర నాయక్, హరీకుమార్,12 మండలాల ఏఈలు విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాసమస్యలపై బీవైఎస్ పునీత్ పోరాటం ప్రశంసనీయం

**- కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి కితాబు**
**- మున్సిపల్ కార్మికులకు హెల్మెట్లు,చీరల పంపిణీ**





**మదనపల్లె,మేజర్ న్యూస్ :** బహుజన యువసేన ( బివైఎస్)రాష్ట్ర అధ్యక్షులు పునీత్ కుమార్ జన్మదిన వేడుకలు గురువారం పండుగ వాతావరణంలో జరిగాయి.కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి ఆధ్వర్యంలో పునీత్ జన్మదిన వేడుకలు అంబరాన్ని తాకాయి.మదనపల్లి పట్టణం,ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద పునీత్ జన్మదినాన్ని పురస్కరించుకొని బివైఎస్ నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున సంబరాలు జరుపుకున్నారు.మేళతాళలతో బాణాసంచా పేల్చి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన సర్పంచ్ పసుపులేటి చలపతికి అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా స్వాగతం పలికారు.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఆ తర్వాత మున్సిపల్ కార్మికులు,మహిళలకు సర్పంచ్ చేతుల మీదుగా హెల్మెట్లు,చీరలు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.300 మందికి అన్నదానం నిర్వహించారు.పునీత్ నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలు,సుఖ సంతోషాలతో జీవించాలని ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికులు దీవించారు.ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కలియుగ శ్రీవెంకటేశ్వర స్వామిని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో బివైఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్థానికులకు టోల్ ఫీజు మినహాయింపు ను అమలు చేయాలి

**-మాజీ ట్రాన్స్పోర్ట్ అధికారి ఆఘామోహిద్దీన్**



**కలికిరి మేజర్ న్యూస్:** స్థానికులకు టోల్ ఫీజ్ లో మినహాయింపు ఇవ్వాలని ఇన్చార్జి తహసిల్దార్‌కు మాజీ ట్రాన్స్‌పోర్ట్ అసిస్టెంట్ కమిషనర్ కేఎస్ ఆఘా మోహిద్దీన్ వినతి పత్రం సమర్పించారు. కేంద్ర ప్రభుత్వం 20 కిలోమీటర్ల పరిధిలోని స్థానికులకు ప్రకటించిన టోల్ ఫీ మినహాయింపు ను అమలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన ఇంచార్జి తాసిల్దార్ కు విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం హైవేల నందు స్థానికుల వాహనాలకు 20కిలోమీటర్లు వరకు టోల్ ప్లాజా ల వద్ద ఆధార్ కార్డు చూపిస్తే టోల్ ఫీజు మినహాయించాలని జీఓ ఇచ్చిందని తెలిపారు. అంతేకాకుండా గత ఏడాది క్రితం పార్లమెంటు సమావేశాల్లో మంత్రి 60కిలోమీటర్ల పరిధిలో ఉన్న టోల్ ప్లాజా వద్ద స్థానికులకు టోల్ ఫీ మినహాయించాలని తెలిపారన్నారు. కనీసం 20కిలోమీటర్లు పరిధిలోని వారికి కూడా ఇది ఎక్కడా అమలు కాలేదని, అన్నమయ్య జిల్లాలోని రాయచోటి, గండబోయినపల్లి, పీలేరు వద్ద గల టోల్ ప్లాజాలలో స్థానికులు ఆదార్ కార్డు చూపించినా తిరస్కరిస్తున్నారని తెలిపారు. స్థానికులు పదే పదే ఇతర గ్రామాలకు తమ వాహనాల్లో వెళ్లాలంటే భారీగా టోల్ రుసుం చెల్లించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తంచేశారు. అదే విధంగా ప్రభుత్వం సూచించిన విధంగా నెలవారి కార్డులు కానీ, ఏడాదికి ఇచ్చే కార్డులు కావాలన్నా నెలకు 20కార్డుల కు మించి గండబోయినపల్లి టోల్ ప్లాజా వద్ద ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అవి కూడా వారికి ఇష్టం వచ్చిన వారికి ఇస్తున్నారని, దీంతో ఏమి చేయలేక కొందరు స్థానికులు టోల్ ఫీ చెల్లించి వెళుతున్నామని సామాన్య ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అంతే కాకుండా ఎక్కడ లేని విధంగా గండబోయినపల్లి టోల్ ప్లాజాలో టోల్ ఫీ అధికంగా ఉందని, ఈ రుసుము తగ్గించి సామాన్యుల పైన భారం పడకుండా చూడాలని ఇంచార్జ్ తహసీల్దార్ సయ్యద్ అహ్మద్ కు కేఎస్ ఆఘా మోహిద్దీన్ వినతి పత్రం సమర్పించారు. స్పందించిన ఇంచార్జి తహసిల్దార్ సయ్యద్ అహ్మద్ మాట్లాడుతూ ఈ విషయం కలెక్టర్ దృష్టికి తీసుకెలతామని తెలిపారు.

# ఘనంగా ముగిసిన 58వ గ్రంథాలయ వారోత్సవాలు

**- విజేతలైన విద్యార్థులకు బహుమతులు ప్రదానం**
**- హాజరైన ఎంఈఓ రెడ్డి శేఖర్**



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు బి.కొత్తకోట మండలంలో గల శాఖ గ్రంథాలయం నందు గురువారం ఘనంగా ముగిశాయి.స్థానిక శాఖ గ్రంథాలయం అధికారి ప్రమీల ఆధ్వర్యంలో జరిగిన ముగింపు కార్యక్రమానికి ఎంఈఓ రెడ్డి శేఖర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వంలోని ప్రతి అంశంలో జ్ఞానం,విజ్ఞానం పెంచుకోవడానికి ఉపయోగపడే నేస్తాలు పుస్తకాలన్నారు.ఇవి గ్రంథాలయంలో అందుబాటులో ఉంటాయని సూచించారు.అవి చదివి మేధస్సును పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారు.ఆధునిక సమాజంలో కూడా పుస్తకాలు విలువైన జ్ఞానాన్ని అందిస్తాయని,సెల్ఫోనుతో సమయాన్ని గడిపితే,నష్టం తప్ప ఉపయోగం ఉండదన్నారు.అనంతరం చిత్రలేఖనం,వ్యాసరచన పోటీలు,మహిళా సాధికారత చర్చ పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.గ్రంథాలయ అధికారి ప్రమీల మాట్లాడుతూ గ్రంథాలయ వారోత్సవాలను జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు చెప్పారు.ఈ గ్రంథాలయ వారోత్సవాలలో భాగస్వాములైన విద్యార్థుల ను అభినందిస్తూ,ఖాళీ సమయాలలో విద్యార్థులు గ్రంథాలయానికి వచ్చి పుస్తకాలు చదువుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కర,విద్యార్థులు,గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రస్ట్ అభివృద్ధికి పదివేలు ఆర్థిక సహాయం

**గాలివీడు,మేజర్ న్యూస్:**శ్రీ విక్రమాదిత్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ అభివృద్ధి కోసం రాష్ట్ర దాసరి కార్పొరేషన్ బోర్డు డైరెక్టర్ మారువేణి ఆనంద్ కుమార్ రూ.10000 విరాళంగా అందించారు. గురుకులంలో నిర్వహించిన ప్రతిభా పరీక్షల్లో మెరిట్ విద్యార్థులను ఆయన సత్కరించారు.ప్రథమ, ద్వితీయ,తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు ఆయన బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని,వారి విజయం కుటుంబంతో పాటు సమాజానికి గర్వకారణం కావాలని ఆకాంక్షించారు.



# రైల్వే కోడూరులో ప్రజా దర్బార్ కార్యక్రమం సద్వినియోగం చేసుకోండి



### టిడిపి ఇన్చార్జి, కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ పార్టీ ఆఫీస్ నందు ప్రజా దర్బార్ కార్యక్రమం శుక్రవారం ప్రజా సమస్యల పై వినతుల స్వీకరణ కార్యక్రమాన్ని నియోజకవర్గ ఐదు మండలాల నాయకులతో ప్రత్యేక మీటింగ్ నిర్వహిస్తున్నారు. శుక్రవారం రైల్వే కోడూరు నియోజకవర్గ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా వినేందుకు ప్రజా దర్బార్ కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జి, కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి ముఖాముఖి ప్రజలను స్వయంగా కలుసుకుని వారి విన్నపా లను స్వీకరిస్తారు. ప్రజలు ఈ అవకాశాన్ని విని యోగించుకొని తమ సమస్యలను ప్రత్యక్షంగా సద్వినియోగం చేసుకోవాలని కోరడమైనది. అన ంతరం సాయంత్రం 4 గంటలకు రైల్వే కోడూరు మండల నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక మీటింగ్ కోడూరు రాఘవరాజుపురం టీడీపీ పార్టీ కార్యా లయం నందు జరుగుతుందని ఆయన అన్నారు. కావునఐదుమండలాలనుంచి నాయకులు కార్యకర్తలు హాజరు కావలసిందిగా కోరారు.

# గాదెల ఎస్టీ కాలనీలో సమగ్ర ఉచిత వైద్య శిబిరం



### టిడిపి ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ ద్వారా నిర్వహణ

**ఓబులవారిపల్లె మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లి మండలం గాదెల ఎస్టీ కాలనీలో సమగ్ర వైద్య శిబిరం, జీరో పావర్టీ ఇనీషియేటివ్ లో భాగంగా కార్యక్రమం నిర్వహించారు. ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పి4 ఇనిషియేటివ్‌తో గాదెల ఎస్టీ కాలనీలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. పి4 లో భాగంగా గాదెల ఎస్టీ కాలనీలో నిర్వహించిన వైద్య శిబిరంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్, ముక్కా వరలక్ష్మి పాల్గొని ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీరో పావర్టీ ఇనీషియేటివ్ , కేంద్ర ప్రభుత్వం సహకారంతో రైల్వే కోడూరు అభివృద్ధి నిమిత్తం ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ అన్నమయ్య జిల్లా కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలంలోని గాదెల ఎస్టీ కాలనీని దత్తత తీసుకుని అభివృద్ధి చర్యలను ప్రారంభించింది. గ్రామంలోని పేద కుటుంబాలకు మెరుగైన జీవన ప్రమాణాలు, ప్రాథమిక సేవలు అందించాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమం అమలులోకి వచ్చింది. ఈ కార్యక్రమంలో భాగంగా గాదెల ఎస్టీ కాలనీలో సమగ్ర వైద్య శిబిరం నిర్వహించబడుతుంది. శిబిరానికి ముఖ్య అతిథిలుగా ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్, రైల్వే కోడూరు నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జ్ కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. గ్రామాభివృద్ధి, ప్రజారోగ్యం వంటిఅంశాలపైప్రభుత్వంపెట్టుకున్న కట్టుబాటును ఆయన సందేశం మరింత బలపరిచింది. అనంతరం అరవ శ్రీధర్ ,ముక్కా వరలక్ష్మి గ్రామ ప్రజలతోప్రత్యక్షంగా మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలు, అవసరాలు రోజువారీ జీవన పరిస్థితులను తెలుసుకున్నారు. శిబిరంలో గ్రామస్తులకు సాధారణ ఆరోగ్య పరీక్షలు, రక్త పరీక్షలు, అవసరమైన వైద్య సూచనలుఅందించబడాయి. అదనంగా నివారణాత్మక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించిప్రజలకుసరైనమార్గదర్శకత్వం అందించారు. గ్రామంలోని అవసరాలు, సమస్యలను సమగ్రంగా అంచనా వేసేందుకు ఇది ఒక ముఖ్యమైన వేదికగా నిలిచింది. ఈకార్యక్రమంలోడాక్టర్లుకూటమి నాయకులుకార్యకర్తలు,బాధితులుఐదుమండలాల పరిధిలో ఉన్న వారందరూ భారీ స్థాయిలో పాల్గొన్నారు.



# పంచాయతీలలో మెరుగైన పారిశుద్ధ్యంపై దృష్టి సారించండి

### - ఎంపీడీఓ అబ్దుల్ షుకూర్ సూచనలు



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** పంచాయతీలలో మెరుగైన పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలని ఎంపీడీఓ అబ్దుల్ షుకూర్ పేర్కొన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయపుసమావేశ మందిరంలో మండల స్థాయి శిక్షణా కార్యక్రమంఎల్.ఎస్.డి.జీలుల్,థీములు-5,క్లీన్అండ్ గ్రీన్ విలేజ్,ఆర్.జి.ఎస్.ఏ యానివల్ యాక్షన్ ప్లానులో భాగంగా పంచాయతీ అభివృద్ధి అధికారులు (పంచాయతీ కార్యదర్శులు) సర్పంచులు,ఉప సర్పంచులతో ఒకరోజు శిక్షణా తరగతులు నిర్వహించారు. పారిశుద్ధ్యంపై వివిధ అంశాల గురించి వివరంగా అవగాహన కల్పించి,వారితోటి కూడా కొన్ని కార్యక్రమలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ అబ్దుల్ షుకూర్ మాట్లాడుతూ పంచాయతీలలో మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేయాలన్నారు. తాగునీటి కొరత లేకుండా చూడలన్నారు. ఇందుకుకోసంప్రభుత్వంతగినన్ని నిధులు మంజూరు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.



## శుభ్రత పరిశుభ్రత గ్రీన్ అండ్ క్లీన్ పై అవగాహన



**చిట్వేలి మేజర్ న్యూస్ :** సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో భాగంగా థీమ్ 5 పచ్చదనం మరియు పరిశుభ్రత అనే కార్యక్రమం మీద చిట్వేలు ఎంపీడీవో సభా భవనం నందు గురువారం, చిట్వేలు ఎంపీడీవో శ్రీనివాసులు ,అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథిగా శ్రీకాళహస్తి ట్రైనింగ్ సెంటర్ రిసోర్స్ పర్సన్ గా ఉన్న కే .రమేష్ బాబు , హాజరై ప్రతి గ్రామపంచాయతీలో పారిశుద్ధ్యం మరియు వ్యక్తిగత టాయిలెట్లు పచ్చదనం గురించి మాట్లాడుతూ గ్రామపంచాయతీలుఅన్నీ కూడా పరిశుభ్రత దిశగా పనిచేయాలని ఎక్కడ చెత్తాచెదారం లేకుండా ప్రజలందరూ వ్యక్తిగత పరిశుభ్రత అదేవిధంగా బహిరంగ మలవిసర్జన చేయకుండా గ్రామపంచాయతీ వారికి సహకరించాలని.. "స్వాతంత్రం పోరాటం కన్నా సంపూర్ణ పారిశుధ్యం మిన్న"... మహాత్మ గాంధీ , మాటలను ఒక్కసారి గ్రామపంచాయతీ సర్పంచులకు పంచాయతీ కార్యదర్శులకు గుర్తు చేశారు. ఈ కార్యక్రమం ద్వారా తడి చెత్త.పొడి చెత్త వేరువేరుగా చేసి గ్రామపంచాయతీలో ఉండే హరిత రాయబారుల ద్వారా చెత్త నుండి సంపద కేంద్రానికి తరలించాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంయొక్క ముఖ్యఉద్దేశం పల్లెలు పరిశుభ్రతంగా ఉంటే ఆరోగ్యంగా ఐశ్వర్యవంతంగా ఉంటారని వారు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో చిట్వేలు ఎంపీడీవో డిప్యూటీ ఎంపీడీవో , ఆర్డబ్ల్యూఎస్ ఏఈ.సర్పంచులు .ఉప సర్పంచ్లు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# రైతులకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకున్నాం

### రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖల మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి



**చిన్నమండెం, మేజర్‌న్యూస్ :** చిన్నమండెం మండలం బో రెడ్డి గారి పల్లె లోతననివాసగృహములో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించి నలుమూలల నుండి వచ్చిన ప్రజలను అధికారుల నుంచి వినతి పత్రాలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి తక్షణమే ఆయా సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణమే సమస్యకు పరిష్కారము చేపట్టాలని మంత్రి రాంప్రసాద్ రెడ్డి అధికారులు ఆదేశించాడు. ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఇతర ప్రాంతాల నుంచి వచ్చినటువంటి ప్రజలకు ఆయన ఎప్పటికీ అప్పటి సమస్య అడిగి తెలుసుకుని వారి సమస్యను వెంటనే పరిష్కారము చేయడం జరుగుతున్నట్లు ప్రజలు తెలిపారు ఇలాంటి సమస్యలు పరిష్కరించినందుకు మంత్రి గారికి పలువురునాయకులుపుష్పగుచ్చాలతోసెలవులు కప్పి ఘనంగా సన్మానించారు.

# ఘనంగా గ్రంథాలయ వారోత్సవాల ముగింపులు వేడుకలు



**పుల్లంపేట,మేజర్ న్యూస్ :** పుల్లంపేట శాఖా గ్రంథాలయం నందు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు కార్యక్రమం గురువారం గ్రంథాలయ అధికారి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా జరిగినది. ఈ కార్యక్రమానికి ఎంఈఓ చక్రధర్, హెచ్ఎమ్ వరదారెడ్డి సిబ్బంది వాచ్ఎం ఏ శ్రీనివాసులు, ప్రకాష్ వారు సిబ్బంది మొదలైన వారి చేతుల మీదుగా 6, 7, 8 విద్యార్థి విద్యార్థినిలు 9 10 విద్యార్థిని విద్యార్థులకు ప్రతి అంశము నుండి విద్యార్థులకు వివిధ రకాల వ్యాసరచన పోటీల్లో భాగంగా మొదటి బహుమతి,రెండవ బహుమతి,మూడవ బహుమతి మెమొంటోలు ఇవ్వడం జరిగినది. ఈ పోటీలు పాల్గొన్న ప్రతి విద్యార్థిని విద్యార్థులకు 68 మందికి కన్సలేషన్ బహుమతులు ఇవ్వడం జరిగినది.

## మాతృత్వం ఒక వరం దత్తత అందుకు మరోమార్గం

**పీలేరు మేజర్‌న్యూస్ :** బాలబాలికల సంరక్షణలో భాగంగా అన్నమయ్య జిల్లా శిశుగృహ ప్రత్యేక దత్తత విభాగం పీలేరులోని పంచాయతీ కార్యాలయంలో అంతర్జాతీయ దత్తత మాసోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన కార్యక్రమం లో భాగంగా, దత్తత పక్రియ మరియు దత్తత కొరకు పిల్లలు లేని తల్లిదండ్రులకు కావాల్సిన పత్రములు మరియు అనాదపిల్లలు, వదిలి వేయబడిన పిల్లలు, అప్పగించబడిన పిల్లలకి మరియు రక్షణ సంరక్షణ అవసరమైన పిల్లలు, పిల్లలులేని తల్లిదండ్రులకు ప్రేమను పంచె కుంటుంబాన్ని ఏర్పాటు చేయడమే ముఖ్య ఉద్దేశం అని తెలిపారు . 0-18 సం॥ల గల పిల్లలని ఎవరైనా అనాధికార దత్తత తీసుకున్నట్లయితే వారి గురించి సమాచారం 1098 చైల్డ్ హేల్డిన్ నెంబర్ కి సమాచారం ఇవ్వవచ్చుఅని వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఐసిడిఎస్ పీలేరు ప్రాజెక్ట్ సీడీపీఓ రాజమ్మ, ఎంపీడీఓ ,సూపెర్వైజర్లు , ఆశా వర్కర్స్, అంగన్వాడి కార్యకర్తలు,దత్తత విభాగం నుండి మేనేజర్ ఆర్. సుప్రియ, సోషల్ వర్కర్ లావణ్య, మరియు తదితరులు పాల్గొన్నారు.



# బాలల హక్కుల పరిరక్షణకు కృషిచేద్దాం

▪ ఫోర్డ్ సంస్థ డైరెక్టర్ లలితమ్మ పిలుపు ▪ ఘనంగా ముగిసిన బాలల హక్కుల వారోత్సవాలు



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** బాలల హక్కుల వారోత్సవాల ముగింపు సమావేశం ఫోర్డ్ సంస్థ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి ప్రభాకర్ రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వము విద్యార్థుల విద్య కోసం అనేక సౌకర్యాలు కల్పించడం బాలల హక్కుల్లో ఒక భాగమేనని,మీకున్న హక్కులను చక్కగా సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విశిష్ట అతిథి బ్యాంక్ ఆఫ్ బరోడా అసిస్టెంట్ మేనేజర్ కోటిరెడ్డి మాట్లాడుతూ తన జీవిత అనుభవాలను పంచుకుంటూ క్రమశిక్షణతో చదివితే సంస్కారం వాటంతటవే వస్తాయన్నారు. అనంతరం ప్రముఖ మోటివేషన్ స్పెషలిస్ట్ రామ్మూర్తి మాట్లాడుతూ బాల్యంలోశిక్షణ,యవ్వనంలోక్రమశిక్షణ, వృద్ధాప్యంలో సంరక్షణ అనేవి జీవితములో చాలా ముఖ్యమైనవన్నారు. మనం చుట్టూ ఉన్న సమాజంలో అనేక సమస్యలు,సవాళ్లు మనకు ఎదురైతుం టాయని, వాటిని అధిగమించి,మీ లక్ష్యాలు చేరుకు నేవరకు మీప్రయత్నంకొనసాగాలని తెలిపారు. సభాధ్యక్షులు జిల్లా లలితమ్మ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా ఐక్యరాజ్యసమితిలో జరిగిన తీర్మానంలో అప్పటి ప్రధానమంత్రి పీవీ నరసింహా రావు భారతదేశం కూడా బాధ్యత వహిస్తుందని బాలల రక్షణ పరమైన అన్ని చర్యలు తీసుకుంటా మని ఐక్యరాజ్యసమితిలో జరిగిన తీర్మానంలో సంతకం చేయడం జరిగిందని,బాలలుగా మీకు న్నటువంటి హక్కులను సంపూర్ణంగా మీరు విని యోగించుకొని మీ లక్ష్యాలను మీరు చేరుకునే వరకు మీ పయనం కొనసాగాలని,అందుకు అవసరమైన అన్ని సౌకర్యాలు మన ప్రభుత్వం కల్పించడానికి సిద్ధంగా ఉందన్నారు. బాలల హక్కుల పరిరక్షణ వారోత్సవాల్లో భాగంగా గత వారం రోజులుగా అన్ని పాఠశాలలు,కాలనీలలోనూ,బాలల సంఘాల



పిల్లల చేత అనేక రకాల పోటీలు నిర్వహించడం జరిగిందని, ఈపోటీల ద్వారా పిల్లల్లో ఉన్నటువంటి నైపుణ్యాలనువెలికి తీసి వారు సస్టైనబుల్ మరియు వారికున్న బలాలు,బలహీనతలను గుర్తించి సరైన మార్గంలో పయనించడానికి ఉపయోగపడేటట్లు ఉంటాయని తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాలప్రధానోపాధ్యాయులు శంకర్ మాట్లాడుతూ ఇలాంటి ముఖ్యమైన కార్యక్రమాలు మా పాఠశాలలో నిర్వహించి మా పిల్లలకు చదువు పట్ల ఆసక్తిని పెంచుటకు ప్రయత్నం చేసినందుకు పోర్డు సంస్థకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిసంఘం నాయకులు ఉత్తన్న,ఫోర్డ్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ నిర్మల,ఎంఐఎస్ సుభాషిని జయలక్ష్మి, స్వర్ణకుమారి, జలజ, అల్తాఫ్,నరసింహ ఉపాధ్యాయులు,విద్యార్థినిలు పాల్గొన్నారు.

## క్లీన్ అండ్ గ్రీన్‌పై శిక్షణా కార్యక్రమం



**చిన్నమండెం, మేజర్‌న్యూస్ :** మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో ఇచ్చిన ఇవ్వడం జరిగినట్లు ఎంపీడీవో ఆదినారాయణ తెలిపారు 14 గ్రామపంచాయతీలో గల గ్రామ సచివాలయం నుంచి ఆయా పంచాయతీ సెక్రెటరీ ఆధ్వర్యంలో క్లీన్ అండ్ గ్రీన్ పైచినా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ప్రతి ఒక్కరు గ్రామాల్లో పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని అక్కడక్కడ గుంతల ఉన్నచోట నీరు నిలవడం జరుగుతుంది కనుక మట్టి ద్వారా గుంతలను పూడ్చడం చేయాలని అసలే శీతాకాలం పరిస్థితుల వల్ల పరిసరాల శుభ్రపరచుకోవడంతో గ్రామాలలో వ్యాధులు రాకుండా వాటిని నివారించవచ్చని ఎంపీడీవో తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి సి శ్రీధర్ కుమార్ రెడ్డి హౌసింగ్ ఏఈ మహేందర్ రెడ్డి పంచాయతీ సెక్రటరీలు సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నట్లు వారు తెలిపారు.



## యుటిఎఫ్ ఆధ్వర్యంలో క్రీడా దుస్తులు పంపిణీ

**రాజంపేట రూరల్, మేజర్ న్యూస్ :** జిల్లా స్థాయిలో జరిగిన ఖో-ఖో ఆటల పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, హెచ్. చెర్లోపల్లి విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో జరిగే ఖో-ఖో పోటీలకు ఎన్నిక కావడం జరిగింది. వారిని అభినందిస్తూ యుటిఎఫ్ రాజంపేట మండల శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా క్రీడా దుస్తులను అందజేయడం జరిగింది. రాష్ట్ర కార్యదర్శి చెంగల్ రాజు మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో చదువుతున్న విద్యార్థులు రాష్ట్ర క్రీడలకు ఎన్నిక కావడం చాలా అభినందించదగిన విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వెంకట సుబ్బయ్య,మండల అధ్యక్షుడు నాగేంద్ర,పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట సుబ్బయ్య, పిడి ఈశ్వర్ నాయక్ గారు,ఉపాధ్యాయులు సూర్యారావు,ప్రశాంత్,చిన్న గంగయ్య మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతుల పంపిణీ



**నందలూరు మేజర్‌న్యూస్: :** ఏకలవ్య ఫౌండేషన్ రాజంపేట శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు గురువారం బహుమతులను పంపిణీ చేశారు. నాగిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగనపల్లి వెంకటరమణ అధ్యక్షతన ఫౌండేషన్ రాజంపేట కో ఆర్డినేటర్ నాగిశెట్టి లక్ష్మీనారాయణ ఈ పోటీలను నిర్వహించారు. గ్రామ సచివాలయాలు మరియు తపాలా కార్యాలయాలు ప్రజలకు అందిస్తున్న సేవలు అనే అంశాలపై సీనియర్స్, జూనియర్స్ విద్యార్థులకు రెండు విభాగాలుగా ప్రాజెక్టు వర్క్ నిర్వహించారు. ఇందులో సీనియర్స్ విభాగంలో కార్తీక్, మోహనకృష్ణ, హర్షిణీ, జూనియర్స్ విభాగంలోభవ్య శ్రీ, అఖిల, ప్రణీత్ లు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులనుఅందుకున్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గ్లోరీ కిరణ్ ఉజాల, విజయ కుమారి, గౌరీ, మస్తాన్, గొంటుముక్కల వెంకటరమణ, సంపత్ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మదనపల్లె రూరల్ సీఐగా బాధ్యతలు చేపట్టిన రవి నాయక్



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా,మదనపల్లిరూరల్ సర్కిల్ ఇన్స్పెక్టరుగా రవి నాయక్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ కురబలకోట, నిమ్మనపల్లి,రామసముద్రం మండలాల లోని ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటూ నేరాలను నియంత్రణ కృషిచేస్తానన్నారు. శాంతి భద్రతల విఘాతం కల్పించినా,జూదం, పేకాట, అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతామని తెలిపారు. బుధవారం ఉదయం రూరల్ సర్కిల్ సిఐగా మదనపల్లె సర్కిల్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న సిఐ సత్యనారాయణ కర్నూలు జిల్లాకు బదిలీపై వెళ్లారు. తిరుపతి శ్రీసిటీలో పనిచేస్తున్న ఎం.రవి నాయక్ డీఐజీ కోయ ప్రవీణ్ ఆదేశాలతో మదనపల్లి రూరల్ పి.యస్.కు సాధారణ బదిలీపై వచ్చారు.

## శ్రీ సాయిలో యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ పై అవగాహన



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాయచోటి లోని శ్రీ సాయి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ లో గురువారం నాడు ఎన్ ఎస్ ఎస్ విభాగం ఆధ్వర్యంలో యాంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెం డెంట్ డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే సీనియర్ వైద్య నిపుణులు డాక్టర్ బి. కిరణ్ కుమార్, డాక్టర్ వెంకట శివ విద్యార్థులకు ఏ ఎన్ ఆర్ యొక్క గ్లోబల్ ప్రభావం, యాంటీ బయాటిక్స్ దుర్వినియోగం వల్ల కలిగే ప్రమాదాలు మరియు నివారణ చర్యలపై విశ్లేషణాత్మ కంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి లక్ష్మీ ప్రసాద్ అమూల్యమైన సందేశాన్ని విద్యార్థులతో పంచుకున్నారు. యాంటీ మైక్రోబి యల్ రెసిస్టెన్స్‌కు దారితీసే ప్రధాన కారణాలు, యాంటీబయాటిక్స్‌ను తప్పుడు రీతిలో వినియోగించడం వల్ల కలిగే హానికర ప్రభావాలు, డాక్టర్ సూచించిన మందులను పూర్తిగా వాడాల్సిన అవసరం, వ్యక్తిగత పరిశుభ్రత మరియు ఆరోగ్య కరమైన జీవన విధానాల ప్రాధాన్యం వంటి అంశాలను వివరించారు. ఏఎన్ఆర్ నియంత్రణలో యువత పాత్ర ఎంతో ముఖ్యమన్నారు. అనంతరం డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ మెడికల్ రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రాముఖ్యత పెరుగుతూ ఉండటంతో, ఇంజనీరింగ్ విద్యార్థులు ఆరోగ్యరంగానికి మరింత మద్దతు అందించ గలరని అన్నారు. ఏ ఐ ఆధారితపరిశ్రమలవల్లమెడికల్‌రంగంలో మెరుగైన ఫలితాలు సాధ్యమవు తున్నాయని చెప్పారు. కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ చిన్న అనారోగ్య సమస్యలను కూడా నిర్లక్ష్యం చేయ కుండా అర్హత ఉన్న వైద్యులను సంప్రదించాలి అని సూచించారు. యాంటీ బయాటిక్స్ బాధ్యతాయుత వినియోగం, వైద్యుల సూచనలను ఖచ్చితంగా పాటించడం,ఏఎమ్ఆర్‌పై సమాజంలో అవగాహన కల్పించడం యువత కర్తవ్యమని అన్నారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా విద్యార్థులతో ఏఎన్ఆర్ నియంత్రణపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమానికి హాజరైనవైద్య నిపుణులను కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. వెంకటరమణ, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ కె. రెడ్డయ్య,విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఏ ఎమ్ ఆర్ యొక్క తీవ్రతపై అవగాహన పెరగడమే కాక, దాని నివారణకు సమాజం మొత్తం సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరాన్ని స్పష్టమైన సందేశంగా అందించారు.



## తైక్వాండ్ రాష్ట్రస్థాయి పోటీలలో ఎస్ కె స్పోర్ట్స్ అకాడమీ విద్యార్థులు

**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు ఎస్ కె స్పోర్ట్స్ అకాడమీ కి చెందిన విద్యార్థులు ఈ నెల 16,17,18 వ తేదీలలో కాకినాడ సూర్యకళ మందిర లో తైక్వాండ్ రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించఆరు ఇందులో కడప జిల్లా రైల్వే కోడూరు ఎస్ కె స్పోర్ట్స్ అకాడమీకి చెందిన విద్యార్థులు తమ ప్రతిభ చాటుకున్నారు వారిలో డి. ధనుష్, టీ.జయ శంకర్, డి మధీహ, బి జయదేవ్, కాంస్య పతకం మరియు స్.సులేమాన్,ఈ.చందన, డి. హెవనిక, యం.లేహ్య వెండి పతకాలు టీ. సోహిత, డి సుప్రియ బంగారు పతకాలు సాధించారు అని కోచ్ ఎస్ కె మౌలా అభినందించారు.



## చెరువు కట్టల నాణ్యతను పరిశీలించిన అధికారులు



**చిట్వేలి, మేజర్‌న్యూస్:** మండల వ్యాప్తంగా 20 చెరువులుఉండగా అందులో కీలకమైన చెరువు ఉమ్మడి కడప జిల్లాలోని అతిపెద్ద రెండోవ చెరువుగా పిలవబడే ఎల్లమ్మ రాజు, చెరువు నాణ్యతను అలుగు పరులుతున్న దృశ్యాలను ఆ ప్రాంతంలోని కుంటలు చెరువులను గురువారం, చిట్వేలి మండల అభివృద్ధి అధికారి శ్రీనివాసులు, తుఫాను విపత్తుల సమయంలో చెరువులను పరిశీలించే అధికారిగా ఇరిగేషన్ అధికారి కరిముల్లా ఉపాధి హామీ ఏపీవో నాగరాజు, సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 20 చెరువులు ఉన్నాయని అందులో అతిపెద్ద చెరువుగా పిలవబడే ఎల్లమ్మరాజు చెరువు స్థితిగతులను పరిశీలిం చామన్నారు. రాజు కుంట పంచాయతీలో చెరువులను కూడా పరిశీలించడం జరిగిందన్నారు. చిన్న కుంటలనుసైతంక్షుణ్ణంగావాటి నాణ్యత వంటి పరిణామాలను పరిశీలించడం జరిగిందన్నారు. విపత్తుల సమయంలో కుంటలు చెరువులను ఉన్నత స్థాయి అధికారులు ఆదేశాల మేరకు పరిశీలించడం జరిగిందన్నారు. ప్రస్తుతానికి ఎల్లమ్మరాజు చెరువు అలుగు కొద్దిగా పొర్లి నీరు వస్తున్నాయని వెల్లడించారు. పరిశీలించినవాటిపైపూర్తినివేదికఉన్నత స్థాయి అధికారులకు అందజేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆయా కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## రాయవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో కుష్టు వ్యాధి సర్వే తనిఖీ



**సుండుపల్లె మేజర్‌న్యూస్** :రాయవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధి లోని రాయవరం నందు. లేప్రోజీ సర్వే తనిఖీ చేసారు. ప్రతి ఒక్క ఆశా కార్యకర్త ఇంటికి వెళ్లి స్పర్శ జ్ఞానం లేని పొడలు గుర్తించాలని అనుమానం ఉన్నవాళ్లను. పీహెచ్‌సికి పంపాలని. వ్యాధినిర్ధారణ అయితే. 6 నెలల నుండి 12 నెలలలు ఉచితంగా మందులు ఇస్తారని చెప్పారు. అలసత్వం చేస్తే. అంగవ్యకల్యం వస్తుందని చెప్పారు. తరువాత పీహెచ్ సి కి వచ్చినా లేప్రోజీ అనుమానిత కేసులు డా రూబీనా రవికుమార్ పరిశీలించారు. ఈ ప్రోగ్రాం నందు ఎంపీహెచ్ ఓ వీర నారాయణ ఏ ఎన్ మ్, ఆశాలు పాల్గొన్నారు.

## మానవత ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు

**సుండుపల్లె మేజర్‌న్యూస్** : మానవతా సంస్థ ఆధ్వర్యంలో మండల ప్రాథమిక పాఠశాల నందు నిర్వహించిన మండల స్థాయి పోటీలలో అన్ని ప్రభుత్వ పాఠశాలల నుంచి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు ఈ క్విజ్ పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయవరం వారు ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్న గా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిమ్మసముద్రం తెలుగు ద్వితీయ స్థానాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉర్దూ తిమ్మసముద్రం తృతీయ స్థానాన్ని కైవసం చేసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మానవతా సభ్యులు రవీంద్రనాథ్ రెడ్డి హరికుమార్ నరసింహ శంకర్ నాయక్ దేవల నాయక్ మణికంఠ వెంకటరమణ మహబూబ్ బాషా సుబ్రహ్మణ్యం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రకాష్ నాయక్ పాల్గొన్నారు ఈ పోటీలో విజేతలకు బహుమతులు ఈనెల 30వ తేదీన మానవతా నెలవారీ సమావేశంలో ఇవ్వడం జరుగుతుంది. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి రిటైర్డ్ హిందీ టీచర్ మహబూబాషా బహుమతులు అందజేశారు



## షిరిడి సాయి ఇండియన్ గ్యాస్ భద్రతా సర్వే కార్యక్రమం



**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్ :** కడప జిల్లా రాజంపేట నియోజకవర్గం ఒంటిమిట్ట మండల పరిధిలోని రాచగుడి పల్లి పంచాయతీలోని రాచపల్లి సీతాపురం నంద నగర్ రాచగుడిపల్లి గ్రామాలలో మాధవరం షిరిడి సాయి ఐఓసీఎల్ ఇండియన్ గ్యాస్ భద్రతా సర్వే నిర్వహించ చారు గ్యాస్ సిలిండర్ తెచ్చుకున్న కస్టమర్ ఇంటి దగ్గరికి వెళ్లి గ్యాస్ పొయ్యి దగ్గర చెక్ చేసి వారికి సలహాలు సూచనలు వివరించారు. షిరిడి సాయి ఐఓసీఎల్ ఇండియన్ గ్యాస్ ఎంప్లాయర్ బి మధుసూదన్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాలకు ఒకసారి ఈ సర్వే నిర్వహించబడును అని తెలిపారు మేము శిరిడీసాయి ఐఓసీఎల్ ఇండియన్ గ్యాస్ కంపెనీ నుండి వచ్చాము ఐదు సంవత్సరాలకు ఒక్కసారి గ్యాస్ రెన్యువల్ చేస్తాము మీరు గ్యాస్ ఏ విధంగా వాడుతున్నారు చెక్ చేస్తాను ఐదు సంవత్సరాలకు ఒకసారి పైపు మార్చుకుంటున్నారా రెగ్యులేటర్ మార్చుకున్నారా పైపు ఎమన్నా లీక్ అవుతుందా అని చెక్ చేస్తాము కష్టమని అడిగి తెలుసుకుంటాము అయ్యో గ్యాస్ పొయ్యి దగ్గర తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేసి ఫోటో తీసి పైకి పంపిస్తాం ఐ యామ్ ఏ సెల్ కంపెనీ ద్వారా పది లక్షల నుండి 30 లక్షలు వరకు ఏదైనా ప్రమాద చేత ఏదైనాప్రాణం నష్టం ఆస్తి నష్టం జరిగితే ఇన్సూరెన్స్ ఉంటుందని ఐదు సంవత్సరాలకు ఒకసారి మెడిట్ ఇన్స్పెక్షన్ జరుగుతుంది 240 రూపాయలు కంపెనీ కట్టవలెను గ్యాస్ రెన్యువల్ కచ్చితంగా కట్టాలి కస్టమర్ కు గ్యాస్ పై దగ్గర తీసుకోవాల్సిన జాగ్రత్తలు నూనె వస్తువులు కరెంటు వైర్లు పప్పు



కుక్కర్లు రైస్ కుక్కర్లో పెచ్చు మిక్సీలో గ్యాస్ దగ్గర మంటలు ఎక్కువగా వస్తాయి అందువల్ల గ్యాస్ సిలిండర్ దగ్గర ఇలాంటి వస్తువులు దూరంగా పెట్టాలి అలాగే వంట కార్యక్రమం అయిపోయిన తర్వాత అండర్ కింద బటన్ ఆఫ్ చేయాలి ఐదు సంవత్సరాలకొకసారి వైపు రెగ్యులేటర్ మార్చుకోవాలనితెలియజేశారు ఈ కార్యక్రమంలో షిరిడి సాయి ఐఓసీఎల్ ఇండియన్ ఎంప్లాయిస్. బందిలిమధుసూదన్మద్దిలేటి రాధాకృష్ణ ప్రహల్లాద గ్యాస్ వినియోగదారులు పాల్గొన్నారు.

## మాజీ జెడ్పిటిసి మల్లు నర్సారెడ్డిని పరామర్శించిన మంత్రి



**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల శాస్త్ర చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి పొందుతున్న మాజీ జడ్పిటిసి మల్లు నర్సారెడ్డిని పరామర్శించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.గురువారం శెట్టిపల్లి గ్రామం నర్సారెడ్డిగారి పల్లెలో విశ్రాంతి పొందుతున్న నరసారెడ్డి ఇంటి వద్దకు వెళ్లి పదామర్శించారు ఆయన ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు ధైర్యం చెప్పిఅండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి నాయకులు డా.లక్ష్మీ ప్రసాద్ రెడ్డి , మల్లు విష్ణువర్ధన్ రెడ్డి,టీడీపీ యువ నాయకులు మౌర్య రెడ్డి, దుద్యాల విష్ణువర్ధన్ రెడ్డి, సహదేవరెడ్డి, రాళ్లపల్లి వేణుగోపాల్ నాయుడు,టిడిపినాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈనెల 22 న ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడిగా డాక్టర్ బాలరాజు ప్రమాణ స్వీకారం



**రాజంపేట, మేజర్‌న్యూస్:** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడుగా రాజంపేట పట్టణ కేంద్రానికి చెందిన డాక్టర్ బాలరాజు ఈనెల 22 వ తేదీన పట్టణ కేంద్రంలో ఉన్నటువంటి తిరుమల కన్వెక్షన్ లో ప్రమాణ స్వీకారం చేస్తున్నట్లు రాజంపేట ఐఎంఏ అసోసియేషన్ సీనియర్ వైద్యులు డాక్టర్ సుధాకర్, చెన్నయ్య తెలియజేశారు. గురువారం ఐఎంఏ సభా భవనంలో పాత్రికేయులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడిగా డాక్టర్ బాలరాజు ఎంపిక కావడం హర్షణీయం అన్నారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రముఖ వైద్యులు హాజరవుతున్నట్లు తెలియజేశారు. రెండు రోజులపాటు వైద్యులకు వైజ్ఞానిక సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. ప్రైవేట్ ఆస్పత్రులకు వచ్చే ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజంపేట ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వైద్యులు వీరయ్య, విజయ్ కుమార్, శ్రీహరి, సునీల్, అనిల్, మధుసూదన్ రెడ్డి, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా అవుతున్న పట్టించుకోని అధికారులు

**పీలేరు మేజర్‌న్యూస్ :** పీలేరు నియోజక వర్గంలో ఇసుక అక్రమ రవాణా అవుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదు. గత నాలుగు నెలలుగా వర్షాలు పడి వంకలు వాగులు, నదులు పారుతూ ఉండడంతో ఇసుక యదేచ్ఛగా దొరుకుతున్నది. నిర్మాణ పనులకు సిమెంటు కంకర ఇటుక తర్వాత ఇసుక ప్రధానమైనది అది లేనిదే నిర్మాణపు పనులు జరగవు. గత ప్రభుత్వ పాలనలో ఇసుక అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపారు. టన్నుల మేర అమ్మకాలు చేశారు. రీచ్ లను కూడా ఏర్పాటు చేశారు. దీనిపై ప్రతిపక్షాలు తీవ్రవిమర్శలుచేశారు. ఇండ్ల నిర్మాణాలకు కావాల్సిన ఇసుకను కొనుగోలు చేసేవారు. ప్రస్తుత ప్రభుత్వం ఇసుక రవాణాపై ఆంక్షాలు తొలగించడంతో అక్రమరవాణా పై అడ్డు అదుపు లేకుండా పోయింది. సోమల మండలం నుండి కెవిపల్లి మండలంవరకుపింఛానదిలోనీళ్లు పారుతూ ఉండడంతో వేల టన్నుల ఇసుకను ఏటికి ఇరువైపుల



ఇసుకను త్రవ్వి అక్కడే డంపు చేసి ట్రాక్టర్ల ద్వారా పట్టణాలకు తరలించి అమ్ముతున్నారు. ఒక ట్రాక్టర్ ధర ఇసుక3000 నుండి 6000, ఒక టిప్పరు ధర 20000 రూపాయలు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. ఈనియోజకవర్గంలోని అన్ని మండలాలలోనదులుఉన్నాయి. రాత్రి పగలు తేడా లేకుండా ఇసుకను త్రవ్వి అమ్ముతున్నారు. ప్రతి మండల కేంద్రంలో ట్రాక్టర్లు టిప్పర్లులో ఇసుక అమ్మకానికి ఉంటాయి. రెవెన్యూ అధికారులు కానీ, పోలీస్ అధికారులుకానీ,ఆర్టీవోఅధికారులకు తెలిసి నప్పటికీని పట్టించుకోవడం లేదు. ఇసుక అక్రమ రవాణాపై జిల్లా కలెక్టర్ స్పందించాల్సి ఉంది.

## క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచిన అంబేద్కర్ గురుకుల కళాశాల : ప్రిన్సిపాల్ జి బి కరుణ

**పీలేరు మేజర్‌న్యూస్ :** పీలేరు కల్లూరు మార్గ మధ్యంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల కళాశాలలో బాలికలు పూర్తి శాతం ఉత్తీర్ణత సాధించుటకు వారిని క్రమశిక్షణలో ఉంచుటకు కృషి చేస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ జీబీ కరుణ గురువారం తెలిపారు. ఈ కళాశాలలో ఐదు నుండి ఇంటర్ సీనియర్ వరకు తరగతులను నిర్వహిస్తున్నామని వారికి క్రీడా రంగంలో కూడా శిక్షణ ఇస్తున్నామని తెల్లవారి జామున నిద్ర లేపటం చదువుపై ధ్యాస ఉంచడం రాత్రి వేళల్లో కూడా 10 గంటల వరకు చదివించడంజరుగుచున్నది. ఆహారపానియాల సరఫరా



లో ఇలాంటి లోపం రానివ్వడం లేదని పుష్టికరమైన ఆహారాన్ని అందిస్తున్నామని ఆమె తెలిపారు. ఈ కళాశాలలో మొత్తం 465 మంది బాలికలు ఉన్నారని తల్లిదండ్రులు వారిని చూడటానికి నిర్ణీత సమయంకేటాయించామనిబాలికలను ఉపాధ్యాయులు తమ సొంత బిడ్డల వలే చూసుకొనుచున్నామని గత పది సంవత్సరాల కాలంలో ఈ కళాశాలపై ఎలాంటి ఫిర్యాదులు రాలేదని ప్రతి సంవత్సరం 100% ఉత్తీర్ణత సాధించి రాష్ట్రస్థాయిలో ర్యాంకులు వస్తున్నాయని ఆమె తెలిపారు. త్రాగునీటికి స్నానానికి బట్టల శుభ్రం చేసు కోవడానికి నీరు పుష్కలంగా ఉన్నాయని చెట్లను పెంచి పోషిస్తున్నామని ఆడుకోవడానికి సు విశాల మైన ఆట స్థలం ఉందని ఈ కళాశాల ప్రదేశంలో చుట్టుపక్కల ఉన్నటువంటి పిచ్చి మొక్కలను రాళ్లు గుట్టలను తొలగించామని , సాంస్కృతిక కార్యకలాపాలకు స్టేడియంను కూడా ఏర్పాటు చేశామని ప్రిన్సిపాల్ జీబీ కరుణ తెలిపారు.

# నోబుల్ టీచర్స్ అసోసియేషన్ సభ్యత్వ నమోదు

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణంలోని పలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొండూరు శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మాసాపేట హై స్కూల్, ఏపీ మోడల్ స్కూల్, కస్తూరిబా గాంధీ బాలికల పాంశాల, మార్కెట్ ఉర్దూ ఉన్నత పాఠశాల, దపేదార్ పల్లి ఉర్దూ హై స్కూల్, కొత్తపల్లి ఉర్దూ హైస్కూల్ లలో ఉపాధ్యాయులను కలిసి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి




పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అలాగే ప్రస్తుతం ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతున్న వారికి ప్రభుత్వం నిర్వహించ తలపెట్టిన టెట్ పరీక్షపై ఉపాధ్యాయులు ఎటువంటి ఆందోళన పడాల్సిన అవసరం లేదన్నారు. టెట్ పరీక్ష పై ఇప్పటికే రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు దృష్టికి తీసుకెళ్లామని, ఉపాధ్యా యులకు నిర్వహించే టెట్ పరీక్షపై సాధ్య సాద్యాలను సమీక్షించాలని కోరినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు ఏవైనా సమస్యలను విద్యాశాఖ అధికారులకు చెప్పుకునేందుకు అవకాశం కల్పిస్తూ ప్రతిరోజు సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకు మండల విద్యాశాఖ అధికారులు, 5 నుండి 6 గంటల వరకు జిల్లా విద్యాశాఖ అధికారులు తమ కార్యాలయాల్లో అందుబాటులో ఉండి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేసే విధంగా విద్యాశాఖ రాష్ట్ర కమిషనర్ విజయరామరాజు మెమో విడుదల చేయడంపై ఆయనహర్షం వ్యక్తం చేశారు. దీనివల్ల ఉపాధ్యాయులందరికీ వారి సమస్యలు పరిష్కారమై ఉపశమనం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా నాయకులు మడితాటి నరసింహారెడ్డి, కొండూరు మురళీ మోహన్రాజు, వెంకట్రామరాజు, నల్లమల రామానుజులు, వాలూ నాయక్, పాలగిరి పక్కీరా, రాయచోటి మండల అధ్యక్షులు గోవింద నాగరాజు, ప్రధాన కార్యదర్శి అమర్నాథ్, సంబేపల్లి మండల అధ్యక్షులు గౌనిపల్లి రెడ్డన్న, మండల నాయకులు నాగరాజు నాయక, బలరామరాజు, నరేంద్ర, నాగరాజు, శివ రామరాజు, ఆసిఫ్, వెంకటరమణ నాయక్ పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవతో రైతుల ఇంట వెల్లి విరిసిన ఆనందం



- వీరబల్లి మండలంలో 5706 మంది రైతులకు ఒక్కొక్కరికి 7000 చొప్పున జమ
- ఏడాదిలో రెండో విడతగా మొత్తం 3.85 కోట్ల రూపాయలు మండల రైతులకు అందిన సాయం

**వీరబల్లి, మేజర్న్యూస్ :** అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ పథకం ద్వారా రైతుల ఇళ్లలో ఆనందం వెల్లి విరుస్తోందని మండల టిడిపి అధ్యక్షులు ఎం భానుగోపాల్ రాజు పేర్కొన్నారు. ఒక్క వీరబల్లి మండలంలోనే 5706మంది రైతులకు ఒక్కొక్కరికి 7000 చొప్పున జమ అయ్యింది. మండలంలోని రైతులందరికీ రెండో విడతగా 3.85కోట్లరూపాయలుకూటమిప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో సాయం అందించడం జరిగింది. తద్వారా మండలంలో సరాసరి ఒక్కొక్క గ్రామ పంచాయతీలో సుమారు 500 మంది కి ఈ పథకం ద్వారా లబ్ధి జరిగిందని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రైతులను అన్ని విధాలుగా దగా చేశారని ఆయన విమర్శించారు. ఐదు సంవత్సరాల పాటు రైతులకు కనీసం డ్రిప్ ఇరిగేషన్ పరికరాలను స్ప్రింకులను అంద జేయ కుండా అనేక ఇబ్బందులకు గురిచేసారన్నారు. అన్ని విధాలుగా ప్రస్తుత ప్రభుత్వం రైతులను ఆదుకుంటూ రైతు పక్షపాతి ప్రభుత్వంగా నిలుస్తోందన్నారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ఏడాదికి 20 వేల రూపాయలను అందించి రైతులకు సకాలంలో సాగు అవసరాలకు తోడ్పాటు అందించడం గొప్ప విషయమని తెలియజేశారు. కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన 58వ గ్రంథాలయ వారోత్సవాలు

– విజేతలైన విద్యార్థులకు బహుమతులు ప్రదానం – హాజరైన ఎంపీడీవో గంగయ్య,ఎంఈఓ ద్వారకనాథ్

**కురబలకోట, మేజర్న్యూస్ :** 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు కురబలకోట మండలంలో గల శాఖ గ్రంథాలయం నందు గురువారం ఘనంగా ముగిశాయి. స్థానిక శాఖ గ్రంథాలయం అధికారి బి. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ముగింపు కార్యక్రమానికి ఎంపీడీవో గంగయ్య, మండల విద్యాశాఖ అధికారి ద్వారకనాథ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వంలోని ప్రతి అంశంలో జ్ఞానం, విజ్ఞానం పెంచుకోవడానికి ఉపయోగపడే నేస్తాలు పుస్తకాలన్నారు. ఇవి గ్రంథాలయంలో అందుబాటులో



ఉంటాయని సూచించారు. అవి చదివి మేధస్సును పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఆధునిక సమాజంలో కూడా పుస్తకాలు విలువైన జ్ఞానాన్ని అందిస్తాయని, సెల్ఫోనుతో సమయాన్ని గడిపితే, నష్టం తప్ప ఉపయోగం ఉండదన్నారు. అనంతరం చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు, మహిళా సాధికారత చర్చ పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. గ్రంథాలయ అధికారి బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రంథాలయ వారోత్సవాలను జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలుచెప్పారు. ఈ గ్రంథాలయ వారోత్సవాలలో భాగస్వాములైన విద్యార్థులను అభినందిస్తూ, ఖాళీ సమయాలలో విద్యార్థులు గ్రంథాలయానికి వచ్చిపుస్తకాలుచదువుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయురాలుఎం. నాగమణి, విద్యార్థులు, పాఠకులు, సి. శివప్రసాద్ఎ,స్. శ్రీనివాసులు, గ్రంథాలయసిబ్బంది ఏ. పద్మవాతమ్మలు పాల్గొన్నారు.

# రైల్వే కోడూరులో గంగమ్మ తల్లి దేవాలయం వద్ద అన్నదాన కార్యక్రమం



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** పట్టణంలోని 24వ గురువారం వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం అడపాల హరినాథ్ బాబు, అడపాల రఘునాథ్ బాబు సహకారంతో అన్నదానం ఏర్పాటు చేశారు. అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్ రాయులు ప్రారంభించారు. స్థానిక పట్టణం బలిజవీధిలో ఉన్న శ్రీ గంగమ్మ తల్లి బత్యాల భవన్ ద్వారా 24వ గురువారం అడపాల హరినాథ్ బాబు, అడపాలరఘునాథ్బాబు వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం వారి సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్సీ, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయలు గురువారం శ్రీ గంగమ్మ తల్లి దేవాలయం వద్ద కమిటీ సభ్యులు దాతలతో కలిసి ప్రత్యేకపూజలునిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని శ్రీ గంగమ్మ తల్లి బత్యాల భవన్ కళ్యాణ మండపం ద్వారా చేపట్టామని ప్రతి గురువారం ఈ అన్నదాన కార్యక్రమం శ్రీ గంగమ్మ తల్లి దేవాలయం వద్ద నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ అన్నదాన కార్యక్రమానికి ఒకవేళ దాతలు ఎవరైనా ముందుకు వస్తే వారి పేరుతో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. అమ్మవారు అనుగ్రహిస్తే నిత్య అన్నదానం చేయాలనే తన ఆకాంక్షను బత్యాల చెంగల్ రాయులు ఈ సందర్భంగా వెల్లబుచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, దాతలు భక్తులు తదితరులు భారీగా పాల్గొన్నారు.



# అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో పాల్గొన్న పశు సంవర్తక శాఖ జిల్లా అధికారి డాక్టర్ గుణశేఖర్ పిళ్లై



**వీరబల్లి, మేజర్న్యూస్ :** మండలంలోని మట్లి గ్రామం నందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన పశుసంవర్ధక శాఖ అన్నదాత సుఖీభవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం పద్మవర్తక శాఖ జిల్లా అధికారి అయిన డాక్టర్ కె గుణశేఖర పుల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. పశుసంవర్తక శాఖ సంబంధించిన గొర్రెలు మరియు మేకలకు ఏ విధంగా చెప్పటాలని సలహాలు మరియు సూచనలు ఇవ్వడం జరిగింది. ప్రస్తుతం పశు పోషకులకు పశువవర్తక శాఖ నందు అందుబాటులో ఉన్న పథకాలు టీకాలు కార్యక్రమం మరియు ఇసాన్ క్రెడిట్ కార్డు గురించి వివరించడం జరిగింది. మండలం పశువైద్యాధికారి డాక్టర్ దక్కా గణేష్ మండల వ్యవసాయ శాఖ అధికారి స్వాతి, వెటర్నరీ అసిస్టెంట్ సెల్లు గణేష్, అర్టికల్చర్ అసిస్టెంట్ నందిని మరియు మచిలీ గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# పచ్చదనం పరిశుభ్రత పై శిక్షణ కార్యక్రమం



**సంబేపల్లి మేజర్న్యూస్ :** సంబేపల్లి మండల ప్రజా పరిషత్ సభా భవనము నందు గురువారం పచ్చదనం పరిశుభ్రతపై అధికారులు ప్రజాప్రతినిధులతో ఎంపీడీవో వెంకట సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో శిక్షణ సమావేశం నిర్వహించారు. గ్రామ అభివృద్ధిలో అధికారులు ప్రజా ప్రతినిధులు ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలి గ్రామాన్ని ఏ విధంగా అభివృద్ధి చేయాలి అనేదానిపై వివరిం చారు. పచ్చదనంపరిశుభ్రతపై సూచనలు సలహాలు చేశారు. వీధులలో చెత్తాచెదారం లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. మొక్కలు పెంచి పర్యావరణాన్ని కాపాడి ఎటు చూసినా పచ్చదనం ఉట్టిపడేలా మొక్కలు నాటి ప్రతి ఒక్కరిచే మొక్కలు నాటించాలన్నారు. పచ్చదనం పరిశుభ్రత లో తమ గ్రామాలుఅవార్డులు అందుకునేలా తీర్చిదిద్దడానికి అధికారులు ప్రజాప్రతినిధలు పోటీ పడాలన్నారు. గ్రామాలు బాగుంటేనే దేశము అభివృద్ధి చెందుతుందనితెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి సునీల్ ఏవో కలిముల్లా బేగం సర్పంచులు ఉప సర్పంచ్లు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఎస్టియు మండల సర్వసభ్య సమావేశము

**పెనగలూరు, మేజర్న్యూస్ :** అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం పెనగలూరు మండలం మండల కేంద్రంలో ఉన్నటువంటి జెడ్ పి హెచ్ స్కూల్ నందు మండల అధ్యక్షులు బి .వి.రాఘవ రెడ్డి అధ్యక్షతన ఎస్ టి యు పెనగలూరు మండల సర్వసభ్య సమావేశం జరిగినది. ఈ సమావేశంలో ఎస్ టి యు మండల అధ్యక్షులుగా కొన్నేపాటి మల్లికార్జున ప్రధాన కార్యదర్శి గా ఆవులరాముఆర్థిక కార్యదర్శిగా బిట్టా శివప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగినది. ఈ ఎన్నికల పరిశీలకులుగా ఎస్టియు జిల్లా మాజీ అధ్యక్షులు పిల్లి రామకృష్ణ, ఏఐఎస్టి ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ అల్లం అశోక్ కుమార్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కె యానాదయ్య జిల్లా కౌన్సిలర్లు జి. శ్రీనివాసరావు, ప్రభాకర్ రెడ్డి, సురేంద్ర, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ సి. జయరామయ్య, రీజినల్ కో కన్వీనర్ వి. శివారెడ్డి, ఎం శేషారెడ్డి, కె .వి రమణయ్య, శ్రీనివాసులు, వేణుగోపాలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# విజ్ఞాన సముపార్జనకు గ్రంథాలయాలు చక్కని వేదికలు

▪ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో డాక్టర్ మునిగోపాలకృష్ణ ▪ వివిధ పోటీలలో విజేతలకు సర్టిఫికెట్లు బహుమతులు ప్రదానం



**మదనపల్లె,మేజర్ న్యూస్** : విజ్ఞానాన్ని అందించే చక్కని వేదికలు గ్రంథాలయాలని సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ముని గోపాల కృష్ణ పేర్కొన్నారు.మదనపల్లి శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారిణి ఆర్.వసంతకుమారి ఆధ్వర్యంలో 58వ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ ఎన్.మునిగోపాలకృష్ణ,గౌరవ అతిథులుగా బిటి కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ వై.ఎస్ మునిరత్నం,మరసం ప్రధాన కార్యదర్శి యుగంధరాచారి ,బ్యాంక్ ఆఫ్ బరోడా అసిస్టెంట్ మేనేజర్ కోటిరెడ్డి, ప్రముఖమోటివేటర్ రామ్మూర్తి,హరినాథ్ రెడ్డి ,ప్రముఖ కవయిత్రి సురభి హేమలత,విశ్వహిత డిగ్రీ కళాశాల అధ్యాపకులు ముస్తాక్,విశ్రాంత ఉపాధ్యాయుడు రెడ్డెప్ప,జిఆర్టి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కోఆర్డినేటర్ జగన్మోహన్,హరినాథ్ రెడ్డి,రాఘవేంద్రలు హాజరయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి డాక్టర్ ఎన్.మునిగోపాల కృష్ణ మాట్లాడుతూ పుస్తక పఠనం ద్వారా మేధాశక్తిని పెంపొందించుకోవచ్చునని సూచించారు. జ్ఞానాన్ని,విజ్ఞానాన్ని అందించడంతోపాటు మేధస్సును పెంచుకోవడానికి గ్రంథాలయాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.విద్యార్థి దశ నుంచి ప్రతి ఒక్కరూ పుస్తకాలు చదవడం అలవర్చుకుంటే భవిష్యత్తులో ఉన్నత స్థితికి చేరుకోగలరన్నారు.గ్రంథాలయాలలో అందుబాటులో ఉండే వార్తపత్రికలు,మాసపత్రికలు పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలు, గ్రంథాలు,నవలలు,చదువడం ద్వారా ఎంతో పరిణితి సాధించవచ్చునని పేర్కొన్నారు.మదనపల్లి శాఖ గ్రంథాలయఅధికారిణి వసంతకుమారి పాఠకులకు అందుబాటులో ఉండడంతో పాటు అన్నివిధాలా సహకరిస్తూ అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు.ప్రభుత్వం గ్రంథాలయానికి మరింత నిధులు అందిస్తే,మెరుగైన సేవలు అంది స్తారనడంలోఅతిశయోక్తిలేదనిపేర్కొన్నారు. అదేవిధంగా గ్రంథాలయ సభ్యత్వం తీసుకుంటే వారికి అవసరమైన పుస్తకాలు తీసుకెళ్లి 14 రోజులు తర్వాత తిరిగి గ్రంథాలయంలో సమర్పించ వచ్చునన్నారు.అనంతరం డాక్టర్ వైయస్ మునిరత్నం మాట్లాడుతూ వారం రోజులపాటు గ్రంథాలయ వారోత్సవాలు ఆహ్లాదకరమైన వాతావరణంలో జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులుపిల్లలభవిష్యత్తుకుగ్రంథాలయాలు ఎంతగానో తోడ్పడతాయని,భావితరాల భవిష్యత్తు విద్యార్థులు భుజస్కందాలపై ఉందని,కావున సత్ప్రవర్తనతో విద్యార్థులు బాధ్యతలు గుర్తెరిగి పుస్తక పఠనంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.బ్యాంక్ ఆఫ్ బరోడా అసిస్టెంట్ డైరెక్టర్ కోటిరెడ్డి మాట్లాడుతూ విజ్ఞానం వివేకం విచక్షణ జ్ఞానంతోనే సాధ్యమని,అది కష్టపడడం ద్వారానే వస్తుందని సూచించారు.బాల్యం నుంచే కష్టాన్ని నమ్ముకుంటే జీవితంలో ఎదురయ్యే ఆటుపోట్లను అధ్దంకులు అధిగమించి లక్ష్యాన్ని చేరుకోవడం సులభమవుతుందన్నారు.అలాగే గ్రంథాలయంలో పుస్తక పఠనానికి ఆసక్తిగా ముందుకు వచ్చే విద్యార్థులకు సభ్యత్వ రుసుమును చెల్లిస్తానని ప్రకటించారు. జగన్మోహన్ మాట్లాడుతూ గ్రంథాలయాలు యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులు గ్రహించి సద్వినియోగం చేసుకుంటే తిరుగులేని విజయాలు సాధించడానికి అవకాశం ఉంటుందన్నారు.శాఖ గ్రంథాలయ అధికారిని వసంత కుమారి మాట్లాడుతూ గ్రంథాలయంలో వారోత్సవాలు ఘనంగా జరుపుకోవడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.గ్రంథాలయంలో విలువైన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని వాటిని విద్యార్థులు యువత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం వారం రోజులపాటు జరిగిన పోటీలలో విజేతలకు సర్టిఫికెట్లు బహుమతులను అతిథులచే విద్యార్థులకు ప్రదానం చేశారు.అలాగే అతిథులు,పాత్రికేయులను శాలువలతో సన్మానించి విలువైనపుస్తకాలనుబహూక రించారు. గ్రంథాలయ వారోత్సవాలను జయప్రదం చేసిన వివిధ కళాశాలలు,పాఠశాలల విద్యార్థులకు, అతిథులు, ప్రముఖులకు గ్రంథాలయ అధికారిణి ఆర్.వసంత కుమారి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు,ప్రముఖులు పాల్గొన్నారు.



# పుస్తకాలు జ్ఞానాన్ని పెంపొందిస్తాం

ఎంపీడీవో వరప్రసాద్



**రాజంపేట, మేజర్‌న్యూస్:** విద్యార్థులు చిన్నతనం నుండే పుస్తకాలు చదవడం అలవాటు చేసుకుంటే జ్ఞానాన్ని పెంపొందిస్తాయని ఎంపీడీవో వరప్రసాద్ అన్నారు. గురువారం 58 వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ముగింపు కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యను అభ్యసించే బాల బాలికలు తమ భవిష్యత్తు ప్రణాళికలో ఈ గ్రంథాలయం ఒక నిఘంటువుల ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటుందని దాని ద్వారా ఉన్నత శిఖరాలు విద్యార్థులు చేరుకోవటానికి దోహదపడుతుందని అన్నారు. పుస్తక పఠనం బాల సాహిత్యం, ప్రముఖుల వ్యక్తుల జీవిత చరిత్రలు చదివి శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానానికి సంబంధించిన పుస్తకాలను చూసి మానసిక ఉల్లాసం కొరకు లైబ్రరీని సంక్రమంగా వినియోగించుకోవాలని కోరారు. గత వారం రోజులుగా జరుగుతున్న గ్రంథాలయ వారోత్సవాల్లో భారంగా వివిధ కార్యక్రమాల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రఘునాథరాజు, గ్రంథాలయ అధికారి రవిశంకర్ రాజు, ఏవో బాలస్వామి, ఫ్యూచర్ మైండ్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామాంజనేయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్టీయు మండల శాఖ అధ్యక్షుడిగా చిన్నకోట్ల శ్రీనివాసులు



**గాలివీడు,మేజర్‌న్యూస్** : గాలివీడు మండలం ఎస్‌టియు మండల శాఖ అధ్యక్షుడిగాచిన్నకోట్లశ్రీనివాసులుఎంపికయ్యారు. గురువారం స్థానిక మండల కేంద్రంలో ఎస్టీయు రీజినల్ సమావేశాన్ని నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర నాయకులు రామకృష్ణారెడ్డి పర్యవేక్షణలో మండలకార్యవర్గసభ్యులుఎన్నుకోవడంజరిగింది. ఎస్‌టియు ప్రధాన కార్యదర్శి గాఎంనాగరాజునాయక్ఆర్థికకార్యదర్శిగానాగరాజు మైనార్టీ మండల కన్వీనర్గా ఇమ్రాన్,కార్యవర్గ సభ్యులుగా లక్ష్మీ ప్రసన్నకుమారి, కుసుమ కుమారి, సునీత, సుధాకర్ నాయక్, శశిధర్ రెడ్డి, షాకీబ్, ఖైజర్, లను ఎన్నుకోవడం జరిగింది.

# భూటాన్ అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీలకు కొర్లకుంట నాగరాజు



**వీరబల్లి, మేజర్ న్యూస్** : క్రీడారంగంలో అద్భుత ప్రతిభ చూపిస్తూ తన పట్టుదలతో గుర్తింపు తెచ్చుకున్న కొర్లకుంట నాగరాజు భూటాన్ దేశంలో ఈ నెల 14 నుంచి 17 వరకు జరిగిన(ఎస్జి కేఎఫ్ )సంయుక్త భారతీయ ఖేల్ ఫౌండేషన్ నిర్వహించబడిన ఇంటర్నేషనల్ అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో 74 కేటగిరిలో 420కేజీలు బరువును ఎత్తి గోల్డ్ మెడల్ సాధించి జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో పవర్ లిఫ్టింగ్‌లో తనకంటూ ప్రత్యేకతను చాటుకుని భారతదేశానికి గర్వకారణంగానిలిచాడనివిఆర్వైయస్ సురేంద్రారెడ్డి పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లాలోని మేడిమాకుల కుంట గ్రామంలో నివసిస్తున్న నాగరాజు ఆర్థిక ఇబ్బందుల కారణంగా అతను చదువును నిలిపి వేసి పవర్ లిఫ్టింగ్‌పై ఆసక్తి పెంచుకున్నారు. నాగ రాజుచరవాణి ద్వార విలేకరులతో మాట్లాడుతు ఆంధ్రప్రదేశ్ రవాణా, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి భూటాన్ దేశానికి వెళ్ళడానికి ఆర్థికంగా సహకరించారని ఎల్లప్పుడు ఆయనికి రుణపడి ఉంటామని తెలిపారు.విద్యాభ్యాసం అంతా చిన్నప్పటి నుండి అవ్వగారి ఊరు అయిన వీరబల్లి మండలంలో కొనసాగించారని తెలిపారు. నాగరాజు గోల్డ్ మెడల్ సాధించడంతో తల్లి తండ్రులు,వీరబల్లి మండలం వొంగిమల్ల గ్రామస్తులు, మిత్రులు హర్షం వ్యక్తం చేశారు. తన కెరీర్ ను ముందుకు తీసుకెళ్ళడానికి ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు.ఈ అవకాశం కల్పించిన ఫౌండేషన్ వ్యవస్థాపకులు పంకజ్ గౌడ, శివ తివారీలకు కృతజ్ఞతలు తెలిపారు.



# రైతు భరోసా రూ 5.57 కోట్లు...

**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలంలోని రైతులకు అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ రూ 5.57 కోట్లు రైతుల ఖాతాలో జమైనట్లు ఎంపీఈఓ లు సురేష్, రెడ్డిశేఖర్, సుధాకర్ లు తెలిపారు. మండలంలోని 8973 మంది రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకంలో 5000 చొప్పున రూ 4.14 కోట్లు, కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ ద్వారా 2000 చొప్పున రూ 1.43 కోట్లు నిధులు విడుదలైనట్లు చెప్పారు. ఇంకా రైతుల ఖాతాలో రైతు భరోసా పడని రైతులు తమ దృష్టికి తెస్తే పరిష్కారానికి కృషి చేస్తామని వారు విలేకరులకు తెలిపారు.

# శిక్షణా తరగతులు ప్రారంభం



**గాలివీడు,మేజర్‌న్యూస్ :** మండల పరిషత్ సమావేశ మందిరంలో స్థానికీకరం చిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు (ఎల్ఎస్డీజీ)లోని థీమ్ –5 "పరిశుభ్రత పచ్చదనంతో కూడిన పంచాయతీ – క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్" పై మూడురోజుల శిక్షణా తరగతులు గురువారం ప్రారంభమయ్యాయి. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన తొలి రోజు శిక్షణ కార్యక్రమంలో పంచాయతీ అభివృద్ధిఅధికారులు,సర్పంచులు,ఉపసర్పంచులకు,పరిశుభ్రత, పారిశుధ్యం, పర్యావరణ పరిరక్షణ,వ్యర్థాల నిర్వహణతో పాటు పచ్చదనం పెంపు వంటి అంశాలపైవిపులంగాఅవగాహన కల్పించారు.గ్రామ స్థాయిలో మంచి పారిశుధ్య చర్యలు తీసుకోవడం,ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం,చెట్ల నాటకం, కాలనీ –వీధుల పరిశుభ్రత నిర్వహణ వంటి కీలక అంశాలపై ప్రత్యేకంగా చర్చ జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ చంద్రమౌళీశ్వర్, మండల ఉపాధ్యక్షులు మిట్టపల్లి యదుభూషన్ రెడ్డి,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచిత పశు వైద్య శిబిరానికి విశేష స్పందన

పశువైద్యాధికారి విక్రమ్ రెడ్డి

**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలం రేణుమాకులపల్లి పంచాయతీ దండువారిపల్లెలో జరిగిన ఉచిత పశువైద్య శిబిరానికి విశేష స్పందన లభించినట్లు మండల పశువైద్యాధికారి డాక్టర్ విక్రమ్ రెడ్డి తెలిపారు. గురువారం ఉదయం పశు వైద్య శిబిరం తంబళ్లపల్లె ఏడి డాక్టర్ సుమిత్ర ప్రారంభించారు. జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 36 పాడి పశువులకు గర్భకోశ వ్యాధులకు, 95 పశువులకు బూటాక్స్ పిచికారి, 46 దూడలకు నట్టల నివారణ మందు పశువైద్య నిపుణులు సహాయ సంచాలకులుడాక్టర్ కళ్యాణ్‌వెంకటేష్, డాక్టర్ ఇందులు నిర్వహించారు. ఈ సందర్భంగాగర్భ కోశ వ్యాధుల పట్ల రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జేవిఓలు శ్రీనాథ్, హేమాపతి రెడ్డి, పశు వైద్య సహాయకులు శిరీష, పూర్ణిమ, శ్రీనివాసరెడ్డి,దేవేంద్ర,నాగార్జున ,రమేష్ పాడి రైతులు పాల్గొన్నారు.



# పీఎం కిసాన్ 7458 మంది రైతులకు రూ. 4.95కోట్లు జమ..



**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండలంలో అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం ద్వారా 2వ విడతలో 7458 మంది రైతులకు రూ.4.95 కోట్లు లబ్ది చేకూరిందని ఏఓ ప్రవంతి తెలిపారు. పీఎం కిసాన్ ద్వారా రూ.2వేలు,అన్నదాత సుఖీభవపథకం ద్వారారూ.5వేలుకలిపి మొత్తం రూ.7 వేలు రైతుల ఖాతాల్లో జమ అయినట్టు చెప్పారు. అర్హులై ఉండి పథకం వర్తించని,నగదుజమకానిరైతులనుంచి త్వరలోఫిర్యాదులు స్వీకరిస్తామని తెలిపారు.

# వీఆర్ఏలకు పే స్కేలు, ప్రమోషన్లు ఇవ్వాలి





**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేల్ మండలంలో, విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్,వీఆర్ఏ, గ్రామ సేవకులు సమస్యల పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చిట్వేల్ తాసిల్దార్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు వీఆర్ఏ జిల్లా గౌరవాధ్యక్షులు, సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొని, మాట్లాడుతూ, రాష్ట్రంలో వీఆర్ఏలు దాదాపు 20,000 మంది గౌరవ వేతనంతో ప్రభుత్వం వెట్టి చాకిరి చేయిస్తుందని ఆరోపించారు. గత ప్రభుత్వంలో వేతనాల పెంచుతామని ఒక్క రూపాయి కూడా పెంచకపోగా, పోరాడి సాధించుకున్న డి ఎ, 300 రూపాయలు రికవరీ చేసి, దారుణానికి పాల్పడిందన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి, 18 నెలలైనా వేతనాలు గాని, సమస్యలు పరిష్కరించకపోగా, అదన పనులు చేస్తూ, నైట్ డ్యూటీలు,రీసర్వేర్లు,పనిచేయించుకుంటూ రెవెన్యూ అధికారులు వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. తమకు వచ్చే పదివేల 500 లో, పెట్రోల్, భోజనాలకు,ఖర్చుచేసుకోవాల్సి వస్తుందన్నారు. తెలంగాణ మాదిరి, పే స్కేల్ అమలు చేయాలని, వాచ్మెన్లు, డ్రైవర్లు,అటెండర్లు, జూనియర్ అసిస్టెంట్లు, వీఆర్వో ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీఆర్ఏల ప్రమోషన్ల కోసం 20 శాతం ఉన్న కోటాని 70 శాతానికి పెంచాలని కోరారు. మదనపల్లిలో, వీఆర్ఏలకు ప్రమోషన్లు ఇచ్చారని, రాజంపేట డివిజన్లో కూడా ప్రమోషన్లు ఇవ్వాలని గతంలో సబ్ కలెక్టర్ ఇచ్చిన హామీ ఇంకా అమలు చేయలేదని ఆందోళన వ్యక్తం చేశారు. నామినేలుగా పనిచేస్తున్న వారిని రెగ్యులర్ చేయాలనే డిమాండ్ చేశారు. వీఆర్ఏ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, కొరముట్ల సుధాకర్, మాట్లాడుతూ, వీఆర్ఏలకు గౌరవ వేతనంతో పార్ట్ టైం పనిచేస్తుంటే, పూర్తి కాలం, పనిచేయాలని పని భారం పెంచుతున్నారని, వెంటనే అటువంటి అదనపనులుచేయించడంమానుకోవాలని కోరారు. అదన పనికి, అదనపు వేతనం ఇవ్వాలని కోరారు. ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, అర్హత కలిగిన వారికి ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పందికాళ్ళ మణి, మండల నాయకులు ,మల్లారపు గురయ్యా, వీఆర్ఏ సంఘం మండల నాయకులు, బి.సుబ్బరాయుడు, సంగటి, శంకరు, జె.రమణ, జి నరేష్, మదన్ మోహన్, రామయ్య, పి సుబ్బ రాయుడు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం తహశీల్దార్ కి వినతి పత్రం అందజేశారు.

# ఫిట్నెస్ లేని ప్రైవేట్ ట్రావెల్స్ స్కూల్, కాలేజ్ బస్సులపై చర్యలు చేపట్టండి : దార్ల రాజశేఖర్



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** మండలంలోని అన్ని రకాల స్కూల్ కు సంబంధించిన ఫిటినెస్ లేని ప్రైవేట్ ట్రావెల్స్ స్కూల్ ,కాలేజ్ బస్సులపై చర్యలు తీసుకోవాలని లేకుంటే జిల్లా వ్యాప్తంగా ఆర్టీవో కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తాం అని ఏ ఐ వై ఎఫ్ డిమాండ్ చేశారు.ప్రైవేట్ ట్రావెల్స్, ప్రైవేట్ స్కూల్స్, కాలేజీల బస్సులు ఫిట్నెస్ లేకుండా చాలా వరకు నడుపుతున్నారు. విద్యార్థుల, ప్రజల ప్రాణాలకు ప్రమాదం కలిగిస్తున్న రవాణా విధానాలపైతక్షణనియంత్రణ చర్యలు తీసుకోవాలని లేదంటే ఆర్టీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నాంఅనికోడూరు తహసిల్దార్ అమర్నాథ్‌కి, ఎస్ఐకి ఏఐవైఎఫ్. అన్నమయ్య జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ దార్ల రాజశేఖర్ వినతి పత్రం అందజేశారు. అన్నమయ్య జిల్లా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ దార్ల రాజశేఖర్ మాట్లాడుతూ జిల్లాలో మరియు రైల్వే కోడూరులో పలు ప్రైవేట్ ట్రావెల్స్, అలాగే అనేక ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్స్, కాలేజీలువాహనఫిట్‌నెస్ నిబంధనలు పాటించకుండా అధిక సంఖ్యలో విద్యార్థులను రవాణా చేస్తున్నాయి. ఈ బస్సుల్లో చాలా వరకు ఫిట్‌నెస్ సర్టిఫికేట్లు లేకుండా నడుస్తున్నాయని పాతవి, మరమ్మతులు చేయని ప్రమాదకర వాహనాలు, అవసరమైన సేఫ్టీ స్టాండర్డ్స్ లేని బస్సులు,ఓవర్ లోడింగ్ అధిక సంఖ్యలో విద్యార్థులు జరుగుతున్నాయి.డ్రైవర్లకు తగిన లైసెన్స్ అనుభవం లేని సందర్భాలు ఉన్నాయి.ఇలాంటి నిర్లక్ష్యం కారణంగా ఇటీవల రాష్ట్రంలో , జిల్లాలలో జరిగిన పలు ప్రమా దాలు విద్యార్థుల ప్రాణాలకు ముప్పు ఏర్పడుతున్నాయని మా సంస్థ తీవ్రంగా ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఫిట్‌నెస్ లేకుండా నడుస్తున్న ప్రైవేట్‌ట్రావెల్స్, స్కూల్, కాలేజీ బస్సులను వెంటనే తనిఖీ చేసి, తగిన చర్యలు తీసుకోవాలి. అన్ని విద్యాసంస్థలు రవాణాపై మోటార్ వెహికల్ యాక్ట్ నిబంధనలుతప్పనిసరిగాఅమలు చేయాలని ఆదేశాలు జారీ చేయాలి. స్కూల్, కాలేజీ నిర్వహణలపై నిర్లక్ష్యం కనబరిస్తే కఠినమైన శాసనాత్మక చర్యలు తీసుకోవాలి.ఫిట్‌నెస్ సర్టిఫికేట్, ఇన్సూరెన్స్, రూట్ పర్మిట్,డ్రైవర్‌లైసెన్స్‌లపైప్రత్యేక డ్రైవ్స్ నిర్వహించాలి. విద్యార్థుల రక్షణ కోసం జిల్లా స్థాయిలో ప్రత్యేక రోడ్డు భద్రత కమిటీని తక్షణం ఏర్పాటు చేయాలి. విద్యార్థుల భద్రతకు సంబం ధించిన ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యతగా స్వీకరించి,ప్రమాదాల నివారణకు సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలనికోరారు.ఏఐవైఎఫ్‌తరపున గురువారం కోడూరు మండల తహసిల్దార్ అమర్నాథ్ కి, కోడూరు ఎస్సై ప్రసాద్ రెడ్డి కి వినతి పత్రం అందించారు.ఈకార్యక్రమంలోఏఐవైఎఫ్ రైల్వేకోడూరు నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు పాల తోటి ప్రకాష్, శెట్టిపల్లి పెంచలయ్య పాల్గొన్నారు.

# అన్నదాతల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

– మదనపల్లె శాసనసభ్యులు షాజహాన్ బాషా – వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జంగాల శివరాం వెల్లడి



**నిమ్మనపల్లె,మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని నిమ్మనపల్లె,తవళం మలుపు వద్ద వ్యవసాయ ఉత్పత్తిదారుల రైతు సేవా కేంద్రాన్ని గురువారం మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ బాషా మదనపల్లె వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జంగాల శివరాం మరియు టిడిపి నాయకులతో కలిసి ప్రారంభించారు.ఇందులో భాగంగా రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు.అనంతరం మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ బాషా,ఏఎంసి చైర్మన్ జంగాల శివరాం మాట్లాడుతూ రైతు సేవా కేంద్రం జిల్లాలోని అతి ప్రాముఖ్యత కలిగిందని నిమ్మనపల్లి మండలంలో ఇలాంటి కేంద్రం ప్రారంభించడం చాలా అభినందనయంగా ఉందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఇలాంటి కేంద్రాలు మండలంలో నిర్మించుకోవడానికి మేం సంసిద్ధంగా ఉన్నామన్నారు.అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో రైతులకు భూ సమస్యలపై అధిక సంఖ్యలో ఫిర్యాదులు రావడంతో రైతులకున్న భూసమస్యలు,దారి సమస్యలపై తాసిల్దార్ తపస్విని అడిగి తెలుసుకున్నారు. కార్యాలయ సిబ్బంది సక్రమమైన రీతిలో హాజరుకాకుండా గ్రామాల్లో ప్రజల పట్ల నిర్లక్ష్య వైఖరిని వహిస్తున్నారన్నారు.రైతులకు అందుబాటులో ఉండి వారిసమస్యలనుతక్షణమే పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆదేశించారు.గ్రామాల్లో వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు,సచివాలయ సిబ్బంది ప్రజలకు రైతులకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించాలని,గ్రామాల్లో అందు బాటులో లేని విఆర్ఓలపై చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ తపస్వినికి ఆదేశించడం జరిగింది.ఈ కార్యక్రమంలోనిమ్మనపల్లిమండలపార్టీ అధ్యక్షులు కోట రమణ, మాజీ ఎంపీపీలు చింతపర్తి రెడ్డెప్పరెడ్డి,పారిజాత మల్లికార్జున,రాజంపేట పార్ల మెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జె వెంకటేష్,మాజీ కోఆప్షన్ సభ్యులు సుధాకర్ రావు,వడ్డెర సంఘం సభ్యులు సుధాకర్ ,మాజీ క్లస్టర్ ఇంచార్జ్ ముని రత్నం,బహుదా నీటి సంఘంఅధ్యక్షులు కే.దేవేందర్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి సభ్యురాలుసుజాత,సర్పంచ్ భర్త మల్లప్ప,రైతుసేవా కేంద్రఅధ్యక్షుడుపి.శంకర్‌రెడ్డి,డైరెక్టర్లు ఎం. వాసుదేవరెడ్డి, ఆర్.ప్రభాకర్‌రెడ్డి, ఆర్.భాస్కర్ రెడ్డి, కే. సునీతమ్మ, వై.లక్ష్మీదేవి,సిఈఓవి.స్వరూప రాణి, ఇంచార్జ్ భారతి,సేల్స్ పర్సన్ పి.షాజియా ఖానం కార్యాలయసిబ్బంది,టీడీపీ,జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు రైతులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి అంబులం పూజ

అయ్యప్ప నామస్మరణతో మారుమ్రోగిన శివాలయం



**చిట్వేలి ,మేజర్‌న్యూస్ :** మండలకేంద్రంలోని శ్రీ భువనేశ్వరి శ్యామలాంబ సమేత సోమేశ్వర స్వామి, శివాలయంలో గురువారం, అయ్యప్ప మాల ధారణ ధరించిన స్వాములు అమ్మలం పూజ ఘనంగా నిర్వహించారు. ఓ మాల ధారణ వేసిన స్వామి స్వాములందరికీ అల్పాహార విందును ఏర్పాటు చేశారు. మాల ధారణ ధరించిన అయ్యప్ప స్వాములు స్వయంగా వారే గుడి అయ్యప్ప స్వామికి నిర్మించి అరటి బొందులతో గుడి కట్టారు. సాయంత్రం 7:00నుండిఅయ్యప్పభజనప్రారంభించారు. 18 మెట్లు కర్పూరం వెలిగించే సమయంలోస్వాములందరూ అయ్యప్పస్వామి నామాన్ని జపిస్తూ పుల కిస్తూ చిందులేశారు.అయ్యప్పపూజ చూసేందుకు మండలప్రజలు శివాల యానికి చేరుకొనిఅయ్యప్పపూజలో పాల్గొన్నారు. అమలం పూజ అనంతరం మహా మంగళహారతి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలవినియోగాన్ని అందజేశారు.

# సీడ్స్ మల్లికార్జున నాయుడుకి మార్పురి సుధాకర్ నాయుడు పరామర్శ

– ఆయన వెంట రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎస్.ఏ.మస్తాన్



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లి నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త సీడ్స్ మల్లికార్జున నాయుడు కొంత అస్వస్థతకు గురై మదనపల్లిలోని సంజీవని ఆసుపత్రిలో చికిత్స పొందిన విషయం తెలిసిందే.తరువాత మల్లికార్జున నాయుడు ఆరోగ్యవంతులుగా తన స్వగృహానికి చేరారు.ఈ విషయం తెలుసుకున్న మదనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మార్పురి సుధాకర్ నాయుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎస్.ఏ మస్తాన్ మల్లికార్జున నాయుడు ఇంటికి వెళ్లి పరామర్శించారు.ఆయన ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు.తంబళ్లపల్లి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం గత 15 సంవత్సరాలుగా మల్లికార్జున నాయుడు ఎంతో కృషిచేశారని ఈ సందర్భంగా మార్పురి సుధాకర్ నాయుడు గుర్తుచేశారు. పార్టీ అధిష్టానం ఆయనకు అధిక ప్రాధాన్యతనివ్వాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,రాష్ట్రఐటీ,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబులను కోరారు.పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికి న్యాయం జరుగు తుందని నాయకులు,కార్యకర్తలు సమన్వయం పాటించాలని హితవు పలికారు.

# గ్రామాలలో అభివృద్ధిపై దృష్టి సారించండి

– ఎంపీడీవో శ్రీధర్ రావు ఆదేశం



**పెద్దామండ్యం,మేజర్‌న్యూస్ :** గ్రామాలలో అభివృద్ధిపై దృష్టి సారించాలని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీవో శ్రీధర్ రావు ఆదేశించారు.గురువారం సర్పంచులు, కార్యదర్శులతోసమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ గ్రామాల్లో మెరుగైన పారిశుధ్యానికి కృషి చేయాలన్నారు.ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడంతోపాటు మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేయాలన్నారు.పన్నులు సకాలంలో వసూలు చేసి అభివృద్ధి ప్రణాళికలుసిద్ధంచేయాలన్నారు.స్వామిత్వ సర్వే లక్ష్యాలని పూర్తి చేయాలన్నారు. విధులుపట్లనిర్లక్ష్యం వహించరాదనిహెచ్చరించారు. విమలకుమారి, పంచాయతీ కార్యదర్శులు,సర్పంచులు,ఇతరసిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై చేపట్టిన రచ్చబండ కార్యక్రమం

– ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై వైఎస్ఆర్సిపి శ్రీకారం ప్రజా సమస్యలపై శ్రీకారం చుట్టిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి పిలుపునిచ్చారు.గురువారం పెద్దతిప్పసముద్రం మండలం,కందుకూరులో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు.ముందుగా ఎమ్మెల్యేకి స్థానిక ప్రజలు వైకాపా నాయకులు, ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి మాట్లాడుతూ 2019 నుండి 2024 వరకు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా రజక పాలన అందిస్తే, ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని విమర్శించారు.ముఖ్యంగా పిపిపి విధానంతో పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేస్తోందని ఆరోపించారు.అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర పూర్తయిన నూతన పింఛన్లు మంజూరు చేయలేదన్నారు.వితంతువులు,ఒంటరి మహిళలు పెన్షను కోసం ఎదురుచూపులు చూస్తున్నారన్నారు.కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో



తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుందన్నారు.త్వరలోనే కూటమి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మహమ్మద్, బూత్ కమిటీ అధ్యక్షుడు మంజునాథరెడ్డి వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# సావిత్రమ్మను హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

– ఐద్వా జిల్లా కన్వీనర్ భాగ్యమ్మ డిమాండ్

**మదనపల్లె రూరల్,మేజర్న్యూస్ :** సీటీఎం క్రాస్ రోడ్ పరిసరాలలో సావిత్రమ్మ (అలియాస్ బుజ్జమ్మ)పై జరిగిన దారుణహత్యకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఐద్వా మండలి నాయకులు డిమాండ్ చేశారు.ఐద్వా జిల్లా కన్వీనర్ భాగ్యమ్మ,మదనపల్లి కార్యదర్శి రెడ్డి ప్రసన్న బుధవారం హతురాలి నివాస ప్రాంతాన్ని సందర్శించి పరిస్థితులను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీధి నాటకాలు వేస్తూ,అవసరమైతే కూలిపనులు చేస్తూ జీవనం సాగించుకునే సావిత్రమ్మను క్రూరంగా హత్య చేశారన్నారు.హత్య జరిగిన రాత్రి ఆమె సచివాలయం వెనుక బహిర్భూమికి వెళ్లగా,అలవాటుగా మెడకు వేసుకునే టవల్‌ను ఉపయోగించి హంతకులు ఉక్కిరిబిక్కిరి చేసినట్లు ప్రాథమిక విచారణలో తెలిసిందన్నారు.సమీపంలో మద్యం దుకాణం ఉండటం వల్ల అక్కడికి వచ్చే అసాంఘిక వ్యక్తులు మద్యం మత్తులో నేరాలకు పాల్పడుతున్నారనే అనుమానాలు స్థానికులు వ్యక్తం చేస్తున్నట్టు తెలిపారు.ఈ నేపథ్యంలో మత్తులో ఉన్న వ్యక్తుల చేతిలో ఈ హత్య జరిగి ఉండొచ్చని ఐద్వా నేతలు అభిప్రాయపడ్డారు.అలాగే సావిత్రమ్మకు కొడుకు,కోడలు ఉన్నారని,కొడుకు డ్రైవింగ్ చేస్తాడని,ఇటీవల కొనుగోలు చేసిన పల్సర్ మోటార్‌సైకిల్ విషయాన్ని తీసుకుని తల్లి,కొడుకుల మధ్య చిన్నపాటి వివాదం చోటుచేసుకున్నట్టు



విచారణలో బయటపడిందన్నారు.ఈ కేసును పోలీసులు వేగవంతంగా దర్యాప్తు చేసి,హంతకులు ఎంతటి వారైనా పట్టుకుని కఠినంగా శిక్షించాలనీ,సావిత్రమ్మకు న్యాయం కల్పించాలని వారు డిమాండ్ చేశారు.అంతేకాక ఆ ప్రాంతంలో ఉన్న మద్యం దుకాణం కారణంగా మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున దుకాణాన్ని మూసివేసి ప్రజలకు,ముఖ్యంగా మహిళలకు రక్షణ కల్పించాలని ఐద్వా బృందం కోరింది.

# ప్రజా ప్రతినిధులకు అధికారులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం

**కలకడ, మేజర్ న్యూస్:** మండల పరిషత్ కార్యాలయసమావేశ మందిరంలో మండలంలోని సర్పంచులకు, ఉప సర్పంచ్ ల కు,పంచాయతీ సెక్రటరీలకు పంచాయతీ అభివృద్ధి అధికారులు, సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లతో ఒకరోజు శిక్షణా తరగతులు పారిశుద్యం , పచ్చదనం పరిశుభ్రత మరియు వివిధ అంశాలు గురించి వివరంగా అవగాహన కల్పించి.. వారితోటి కూడా కొన్ని కార్యక్రమలను నిర్వహించడం జరిగింది.కార్యక్రమంలో ఎంపీడీవో,ఉప ఎంపీడీవో(ఇంచార్జి), కార్యాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.